ANDHRA BHOOMI Phones: Editorial—74003
SECUNDERABAD ANDHRA PRADESH Office—Three Lines 72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం * *

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	3-85	4-45

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

పెరిన్ సూటింగులు, పెరిన్ షర్టింగులు, పెరికాటన్ సూటింగులు, పెరికాటన్ షర్టింగులు.
మీరు నచ్చిన చీరెలు గలవు
(SHAKTI) శక్తి సిల్క్ మిల్స్, కలకత్తా సిల్క్ మిల్స్‌కు
స్టాకిస్టులు:
కృష్ణా సిల్క్ హౌస్
హోల్‌సేల్ డీలర్స్
22-7-9, పత్తర్‌గట్టి, హైదరాబాద్ ఫోన్: 41751
(BAP)

111830

సంపుటి 8 : సంచిక 63 * సికిందరాబాద్ 4.12.1967 సోమవారం * 4 పేజీలు : 10 పైసలు

రాష్ట్రంలోని కరువుప్రాంతాలలో సహాయానికై త్వరలో చర్యలు

13 వ తేదీన మంత్రివర్గం నిర్ణయాలు గైకొనగలదని బ్రహ్మానందరెడ్డి ప్రకటన

పాటిల్‌పై శివసేన వలంటీర్ల దాడి

బొంబాయి, డిసెంబరు 3 (యు.ఎన్.ఐ)

రైల్వే శాఖ మాజీ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌కు నేటి సాయంకాలం శివాజీ పార్కులో బొంబాయి స్కౌట్లు గైడ్ల విన్యాసాల సందర్భంగా ప్రసంగించి వెళ్ళిపోకుండగా శివసేన వలంటీర్లుగా అనుమానించబడుతున్న సుమారు 50 మంది ఘెరావ్ చేసి, ఆయనపై టమాటోలు విసిరారు.

శ్రీ పాటిల్‌కు దెబ్బలేమీ తగలలేదు. కొందరు కాంగ్రెస్ వాదులు, స్కౌట్లు ఆయనకారులోకి ఎక్కి అక్కడినుండి వెళ్ళిపోవడానికి తోడ్పడ్డారు.

భారత స్కౌటింగ్ వజ్రోత్సవాల సందర్భంగా ఈ విన్యాసాలు జరిగాయి. శ్రీ పాటిల్ ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయినారు.

శ్రీ పాటిల్‌ను ఘెరావ్ చేయడం ఇది రెండవసారి. గత వారం [illegible] జిల్లాలో [illegible] ఘెరావ్ చేశారు.

[illegible] కౌన్సిలుకు ఆంధ్రగ్రామోద్యోగుల హాజరవుతారని ప్రకటన

విజయవాడ, డిసెంబరు 3 (పి. టి. ఐ.)

ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గం చేకిక్కడ సమావేశమై హైదరాబాదులో డిసెంబరు 5న ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనేదానికి నిర్ణయించుకున్నారు.

రెవెన్యూశాఖలో గ్రామ రూపాంతరించిన నిబంధనలకు అవసరమైన సవరణలు సూచించడానికి అయిదుగురు సభ్యులతో ఒకకమిటిని కూడా నియమించుకున్నారు. సంఘాధ్యక్షుడు శ్రీ జి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

గోధుమలు, మైదా సరఫరా పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 3

కరువు ప్రాంతాలలో సహాయక చర్యల విషయంలో నిర్ణయం గైకొనడానికి రాష్ట్ర మంత్రివర్గం డిసెంబరు 13న సమావేశం కాగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

మంత్రివర్గ సమావేశానికి ముందు తాను శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో పర్యటించి రాగలనని, ఆ ప్రాంతాలలో అనావృష్టి వల్ల తీవ్రపరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాల కొరతతో పాటు పశువులకు మేత సరాగడానికి నీరు కూడా లభించడం లేదనిముఖ్యమంత్రి చెప్పారు.

ఈ ప్రాంతాలలో [illegible] కేంద్రం 500 [illegible] ఏర్పరచి నేటాయించిందని. గోధుమలు, మైదా ఎక్కువగా కేటాయించాలని కోరుకొనానని. కరువు ఉన్నత సాయి సమావేశంలో పరిస్థితిని సమీక్షించడం జరుగగలదని ఆయన చెప్పారు.

జాతీయాభివృద్ధిమండలిలో సమావేశం జరిగిన చర్చల గురించి ప్రస్తావిస్తూ ఆచరణ యోగ్యతను దృష్టిలో పెటుకొని వ్యవసాయాదాయం పన్ను విధింపును తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని ఆయన చెప్పారు.

ఆయా రాష్ట్రాల అభివృద్ధి స్థాయి ఎక్కడికక్కడ అదుపాటులో నున్న ఆర్థిక వనరులనుబట్టి రాష్ట్ర ప్రణాళికా పథకాలకు కేంద్రం సహాయం చేయాలని దేశంలోని అన్ని ప్రాంతాలూ సమంగా అభివృద్ధి చెందడానికిది అవసరమని ఆయన అన్నారు. ప్రతి రాష్ట్రంలో పన్నుల విధింపు పరిమితిని పరిశీలించడానికి శాశ్వత యంత్రాంగం ఉండాలని ఆయన సూచించారు.

చక్కెర పొగాకు, వస్త్రంపై కేంద్ర సుంకాన్ని రద్దుచేసి వీటిపై అమ్మకం పన్ను విధించడానికి రాష్ట్రానికి అధికారం ఉండాలన్న తన సూచనను కేంద్రం సానుకూలంగా పరిశీలించగలదనే ఆయన తన విశ్వాసాన్ని వెలిబుచ్చారు, ఇతర రాష్ట్రాలు కూడా తన యీ ప్రతిపాదనకు మద్దతు ఇస్తాయని, కేంద్రం ఇందుకు అనుమతిస్తే ఒక ఆంధ్ర రాష్ట్రానికి యేటా 4 కోట్లు అదనంగా లభించగలదని ఆయన అన్నారు.

1968-69 సంవత్సర పరిధిలో పెట్టుబడిగురించి చెప్పుకుంటూ కనీసం ఈ సంవత్సరమైనా కొంత గలదని ఈ పరిస్థితి దృష్ట్యా కేంద్రం నుండి హెచ్చు సహాయం కావాలని ఆయన అన్నారు.

ఇజ్రాయిల్‌లో ప్రధాన రైలుమార్గం పేల్చివేత

అరబ్ రహస్యోద్యమకారుల చర్య

టెల్ అవీవ్, డిసెంబర్ 3 (ఎ.ఎఫ్.పి)

జోర్డాన్, సిరియా సరిహద్దుల నుండి ఇజ్రాయిల్‌లో ప్రవేశించిన అరబ్ రహస్యోద్యమకారులు, నేటి మధ్యాహ్నం నుండి గడచిన గత 24 గంటల కాలంలోను ఇజ్రాయిల్ ఆక్రమిత ప్రాంతంలో మూడు విధ్వంస చర్యలు జరిపారని ఇజ్రాయిల్ సైనికాధికార ప్రతినిధి చెప్పారు.

టెల్ అవీవ్ - జెరుసలెమ్ రైల్వే లైన్ పేల్చివేసారని కూడా సైనికాధికార ప్రకటించినది రైలు లైను పేల్చివేసిన చోట ఇద్దరు వ్యక్తుల మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయని రక్తంలో తడిసిన రెండు మరతుపాకులు, చేతి బాంబులు కూడా అక్కడ కనుపించాయని ఆయన చెప్పారు.

ఇజ్రాయిల్ - సిరియా సరిహద్దుకు 18 మైళ్ళలో గల నీటి రిజర్వాయర్ నుకూడా పేల్చి వేసారని అక్కడకు సరిరెండు మైళ్ళలోగల ఒక ట్రాక్టర్ బుల్‌డోజర్‌ను ధ్వంసం చేసారనికూడా ఇజ్రాయిల్ ప్రకటించినది.

సిరియా ధనసహాయంతో పనిచేస్తున్న "అల్ ఫతా" విధ్వంసకారుల బృందం యీ చర్యలకు బాధ్యులై ఉండవచ్చునని ఇజ్రాయిల్ సైనికాధికారులు భావిస్తున్నారు.

నేపాల్ రాజుమహేంద్ర లండన్ చేరిక

లండన్ డిసెంబరు 3 (ఎ.ఎఫ్.పి)

నేపాల్ రాజు మహేంద్ర రెండు రోజుల పర్యటన కార్యక్రమంపై నేడు ఇక్కడికి వచ్చారు.

నేటినుండి పాఠశాలల పునః ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ డిసెంబర్ 3

జంటనగరాలలో గత నాలుగు రోజులుగా మూసివేసిన పాఠశాలలను రేపటి నుండి తెరుస్తారు.

నగరంలో నిషేధాజ్ఞలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 3

హైదరాబాద్ నగర మున్సిపల్ సరిహద్దులలో సభలు సమావేశాలను ఊరేగింపులను ఐదుగురికన్నా ఎక్కువమంది ఒకచోటగుమికూడడాన్ని ఆయుధాలను ధరించడాన్ని యీ నెల 4వ తేదీ ఉదయం ఆరుగంటలనుండి 10వ తేదీ ఉదయం వరకు నిషేధిస్తూ పోలీస్ కమిషనర్ నేడొక ఉత్తర్వు జారీ చేసారు.

శస్త్రచికిత్సద్వారా గుండె మార్పు

కేప్‌టౌన్, డిసెంబర్ 3 రాయిటర్

దక్షిణాఫ్రికాలో వైద్యులు ప్రపంచంలో మొట్టమొదటిసారిగా ఒక మనిషి గుండెకాయను మరో మనిషి శరీరంలో విజయవంతంగా అమర్చగలిగారు.

కారుప్రమాదంలో మరణించిన 24 వ సంవత్సరాల యువతి గుండెకాయ నుపిసి 55 సంవత్సరాల పురుషునికి అమర్చారు.

ఆపరేషన్ అయిదుగంటలు సాగింది కొత్తగుండెకాయ అమర్చిన మనిషి పరిస్థితి 'చాలా బాగుంది' అతని రక్తపోటు మామూలుగా ఉంది నేడు మధ్యాహ్నం వరకు అతను బాగా తెలివిగా ఉన్నాడు.

అసంభవమనుకొన్న ఆపరేషన్‌ను విజయవంతం చేయడంలో తోడ్పడిన నర్సులను ఆస్పత్రి సూపరింటెండెంటు అభినందించారు.

సైప్రస్‌నుండి దశలవారీగా అదనపు బలాల ఉపసంహరణ

టర్కీ, గ్రీక్ దేశాలమధ్య అంగీకారంతో యుద్ధప్రమాదం తొలగిన సూచన

ఏథెన్స్, డిసెంబర్ 3 రాయిటర్ ఎపి

సైప్రస్ సమస్యపై టర్కీలో ఒప్పందం కుదిరినట్టు గ్రీక్ విదేశాంగమంత్రి సవాయ్‌టాస్ నిపిసెలిస్ గతరాత్రి ప్రకటించారు

సైప్రస్‌లోఉన్న తమదళం సేనలను దశలవారీగా ఉపసంహరించుకోవడానికి గ్రీస్, టర్కీలు అంగీకరించాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. టర్కీ రాజధానిలోకూడా అటువంటి ప్రకటనే వెలువడింది.

1960లో కుదుర్చుకున్న జూరిచ్ ఒప్పందం ప్రకారం ఉండవలసిన సేనలే ఇకమీదటఅక్కడఉంటాయి. ఆఒప్పందం ప్రకారం 900 మంది గ్రీకుసైనికులు, 650మంది టర్కీ సైనికులూ మాత్రం సైప్రస్‌కు ఉండవచ్చు.

యుద్ధసన్నాహాలకు స్వస్తిచెప్పడం ద్వారా ఉద్రిక్తత సడలింపునకుకూడా టర్కీ అంగీకరించినట్టు గ్రీక్ విదేశాంగ మంత్రి తమ ప్రకటనలో పేర్కొన్నారు. దానితో ప్రస్తుతానికి యుద్ధ ప్రమాదం తొలగింది.

[illegible] సైప్రస్ [illegible] వలసిన చర్యలపై అధ్యక్షుడు మకారియాస్ అమెరికా ప్రత్యేకదూత సైరస్ వాన్స్ నిన్న నికోసియాలో చర్చలు జరిపారు. ఆ చర్చలు ఇంకా పూర్తికాలేదు.

సైప్రస్‌లోని గ్రీకుల రక్షణ దళాన్ని తొలగించాలనే టర్కీ అభ్యర్థనను అధ్యక్షుడు మకారియాస్ ఆ చర్చలలో నిరాకరిస్తున్నట్టు అభిజ్ఞవర్గాలవారు తెలిపారు.

మొత్తం సైన్యాన్ని ఉపసంహరించుకొనడానికి, ఆ సూచనకూడా సంబంధం ఉన్నదని మకారియస్ వాదిస్తున్నట్టు తెలుస్తున్నది. ఆ సేనల ఉపసంహరణ గురించి తరువాత చర్చిస్తారు.

సైప్రస్‌లో శాంతి భద్రతలకు ఈ ఒప్పందంవల్ల అనువైన వాతావరణం ఏర్పడినదని పిపిసెలిస్ చెప్పారు.

ఆ ఒప్పందంలోని అంశాలను సత్వరమే అమలుపరిచే గత కొన్నిరోజులుగా వెలకున్న ఉద్రిక్తత సడలిపోగలదని ఆయన విశ్వాసం ప్రకటించారు.

అకాలీదళ్ నుండి గిల్ బహిష్కరణ

లూధియానా, డిసెంబర్ 3 (యుఎన్ఐ)

పంజాబ్ ముఖ్యమంత్రి లచ్ఛమణ్ సింగ్ గిల్‌ను ఆయన మంత్రి వర్గంలోని మరికొందరిని పార్టీ నుండి పంజాబ్ వర్గానికి చెందిన అకాలీదళ్ వర్కింగ్ కమిటీ బహిష్కరించింది.

మరొకపార్టీ మెంటు సభ్యునికూడా బహిష్కరించింది.

గత ఎన్నికలలో అకాలీ టిక్కెట్టుపై గెలిచిన కారణంగా వారు వెంటనే తమ తమ శాసన సభ్యత్వాలకు రాజీనామా లేయాలనికూడా వర్కింగ్ కమిటీ కోరింది.

అమృతసర్‌లో 40 మంది అరెస్టు

అమృతసర్, డిసెంబర్ 3 (పి.టి.ఐ.)

ముఖ్యమంత్రి సర్దార్ లచ్ఛమణ్ సింగ్ గిల్‌కు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపేదానికి సన్నాహాలు చేసిన 40 మంది అకాలీ జనసంఘం, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను నేడు అక్కడ అరెస్టు చేసారు.

డిసెంబరు 14 నే ఎ.ఐ.సి.సి. కి ఆంధ్ర సభ్యుల ఎన్నిక

ఢిల్లీనుండి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 3

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఢిల్లీనుండి వచ్చిన తరువాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎ.ఐ.సి.సి. నిర్మిత కార్యక్రమానుసారం ఎ.ఐ.సి.సి. సభ్యులను ఎన్నుకోవడానికి డిసెంబరు 14న సమావేశం కాగలదని ప్రకటించారు.

చౌకగా లభించే పశుగ్రాసం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (యు.ఎన్.ఐ)

పశుసంపద వ్యయాన్ని మాటికి 40 వంతులు తగ్గించగల కొత్తరకం ఆహార మిశ్రమాన్ని కాన్పూర్‌లోని జాతీయ పాడి పరిశోధన సంస్థ తయారు చేసినది.

ఇది చౌకే కాకుండా బలవర్ధకమైన ఆహారం కూడా

ఉణాలలో వాణిజ్యరీతి యారు చేయడానికి విలైన "కాఫీమిశ్రమం" వంటి పదార్థాలనుకనుగొని ఈ సంస్థ ఇదివరకే ఖ్యాతిగాంచినది.

రోమోస్ అభివృద్ధికై ఇతోధిక సహకారం

రాజు సహాంగ్ వర్ధన గౌరవార్థం చేసిన విందులో రాష్ట్రపతి ప్రకటన

మాడ్రిడ్, డిసెంబర్ 3 (పిటిఐ)

లావోస్‌తో సాంస్కృతిక విద్యావిషయిక, సాంస్కృతిక రంగాలలో హార్దికమైనంత అధికంగా సంబంధాలు పెంచుకోవడానికి భారతదేశం సంతోషపూర్వకంగా యత్నిస్తుందని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేడు లావోస్ రాజు సవాంగ్ వర్ధనకు వీడ్కోలు విందు ఇచ్చారు.

ప్రస్తుతం మన దేశంలో పర్యటిస్తున్న రాజు వర్ధనకు విందుచేస్తూ, భారతదేశం ప్రస్తుతం లావోస్‌కు అవసరమైన ఉక్కు, ఇటుకలు, వినియోగ వస్తువులను కొంతవరకు సరఫరాచేస్తూ తోడ్పడుతున్నదని రాష్ట్రపతి చెప్పారు

బౌద్ధం, పాలి, సంస్కృతం ఇతర విషయాల అధ్యయనానికి శిక్షణ, స్కాలర్‌షిప్పులు కావాలన్న కోరికలను, చాలావరకు సిద్ధాంత పరిపాలనా సౌకర్యాలలో శిక్షణా సౌకర్యాలు కల్పించడం గురించిన కోరికలను పరిశీలిస్తున్నామని రాష్ట్రపతి చెప్పారు.

లావోస్‌లో త్వరలోనే శాంతి నెలకొంటుందని, దాని పొరుగునే ఉన్న వియత్నామ్‌లోకూడా శాంతి ఏర్పడి ప్రజల అభివృద్ధికి, రాజకీయ సాంఘిక గౌరవసంపాదనకు వారి శక్తి యుక్తులు వినియోగం కావడానికి అవకాశం ఏర్పడుతుందని రాష్ట్రపతి ఆశాభావం ప్రకటించారు.

వివిధ రంగాలలో లావోస్‌కు మన ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను రాష్ట్రపతి వివరించారు.

భారతదేశం తమకు అనేక సందర్భాలలో చేసిన సహాయానికి లావోస్ ప్రజలు కృతజ్ఞతాభివృద్ధులై యున్నారని రాజు సవాంగ్ వర్ధన చెప్పారు.

భారతదేశం స్వయంగా కష్టాలలో ఉన్నప్పటికీ, మాకు ఎన్నోసార్లు సహాయం చేసింది. భారతదేశ మైత్రిలోని మౌన్నత్యం, మనత మాకు తెలుసు అని రాజు వర్ధన చెప్పారు.

రాష్ట్రపతి తన గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తూ, అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం అధ్యక్షుడ హోదాలో భారతదేశం జరిపిన కృషిని ఆయన ప్రశంసించారు. ఈ బాధ్యత లికై నదికాదు. ప్రపంచ శాంతి సాధనకు కృషి చేయడమంటే ఎంతో శక్తి, సామర్థ్యం, ఓరిమి అవసరం అని రాజు చెప్పారు.

భారత-లావోస్ మైత్రి

తన భారత పర్యటనలో లావోస్ భారత దేశాల చిరంతన మైత్రిని గురించి పునః [illegible] చేయడానికి [illegible] ఇచ్చారు.

"ఇది మన నిరంతర స్నేహానికి ప్రదర్శనం. ఇది లావో ధర్మానికి మూల సోతమ్యకు, లావో సంస్కృతి బన్మ స్థానాన్ని సందర్శించడం" అని ఆయన చెప్పారు.

రాజు సవాంగ్ వర్ధనకు పాలం విమానాశ్రయంలో రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి ప్రభృతులు స్వాగతం చెప్పారు. మన దేశంలో 12 రోజులపాటు అధికారికంగా పర్యటించడానికి లాంగ్సీ రాజు ఇక్కడికి వచ్చారు.

భారతవైమానికదళం విమానంనుండి లావోస్ రాజు దిగగానే, లావోస్ దౌత్య కార్యాలయానికి చెందిన ఇద్దరుమహిళలు ఆయన పాదాలముందు పుష్పరాసులు పోశారు. వారు ఆయన పాదాల నంటి నమస్కరించారు.

రాజు వెంట రాణి దాలా వాంగ్ సవాంగ్ ఉపప్రధాని లావోస్ నేషనల్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తదితరులు కూడా వచ్చారు. వీరిని తీసుకురావడానికై మనదేశంనుండిలువాంగ్ ప్రభాంగ్‌కు ప్రత్యేకంగా ఒక విమానాన్ని పంపారు.

వివిధ దేశాల దౌత్యాధికారులు కూడా విమానాశ్రయానికి వచ్చి ఆయనకు స్వాగత మిచ్చారు. ఢిల్లీ కార్పొరేషన్ పదవీ తాత్కాలిక మేయర్ శ్రీ బలరాం ఖన్నా స్వాగతమిచ్చారు.

లావోస్ రాజు సారనాథ్ బోధగయ ఘోపాల్ భారీవిద్యుత్ పరికరాలకర్మాగారం, అజంతా గుహలను సందర్శిస్తారు. ఆయన బొంబాయి తదితరాలలోని హిందుస్తాన్ యంత్ర పరికరాల కర్మాగారాలనుకూడా సందర్శిస్తారు

లావోస్ రాజుకు రేపు ఢిల్లీలో చారిత్రాత్మకమైన లాల్ ఖిల్లాలో పౌర సన్మానం జరుగుతుంది.

ప్రధానితో చర్చలు

లావోస్ రాజు నేటి సాయంకాలం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో 90 నిమిషాలసేపు చర్చలు జరిపారు. ఈ సమావేశం రాష్ట్రపతి భవనంలో జరిగింది.

ఆసియాలోని పరిస్థితి ముఖ్యంగా వియత్నామ్‌లోని పరిస్థితి గురించి చర్చలు జరిగినట్టు తెలుస్తున్నది.

బీహార్‌లో రాష్ట్రపతి పాలన విధించే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (యు.పి.ఎస్)

బీహార్ రాష్ట్ర గవర్నర్‌గా నియమితుడైన శ్రీ నిత్యానంద కనుంగోకు ఆయన పదవి స్వీకారం చేసిన తర్వాత రాష్ట్రంలో ఎదుర్కొనవలసిన సూచనలను గూర్చి కేంద్రం ఇతరత్రా చర్చించలేదని తెలుస్తున్నది.

ఆయన పదవి స్వీకారం చేయడం జరిగితేనేగాని, ఆయనతో దేశీయ గవర్నరుగా తివర్గంగాని రాష్ట్రపతి పదవాలయ అధికారులుగాని చర్చలు జరపడానికి వీలులేదని ఫలానా తేదీన అసెంబ్లీ సమావేశ జరపాలని గవర్నరు పంపిన సమన్లను ఆయన గౌరవించకపోతే వార్త సత్యదూరమైందనీ ఇచ్చటివారు భావిస్తున్నారు.

బీహార్‌లో ప్రెసిడెంట్ పాలనే సముచితమని అధికారవర్గాల వారు భావిస్తున్నారు. అయితే బీహార్ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై బీహార్ భవిష్యత్తు ఆధారపడలేదని రాజకీయ వర్గాలు విశ్వసిస్తున్నారు.

యుగోస్లావ్ పట్టణంలో తిరిగి భూకంపం

డుబర్, (యుగోస్లావియా) డిసెంబర్ 3 (రాయిటర్)

నిన్న ఇక్కడ మరో 8సార్లు భూకంపించినది.

గత గురువారం నాటి భూకంపంతో గా ఏడుగురు మరణించడం [illegible] 40 మంది గాయపడడం జరిగింది.

రైల్వేల అభివృద్ధికి దీర్ఘకాల పథకం

మండలాల జనరల్ మేనేజర్ల సమావేశంలో మంత్రి పూనాచా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (పి టి ఐ)

రైల్వేల అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికారచనావశ్యకత వ్యయాన్ని అదికారికంగాతగ్గించడానికి చర్యలు వినియోగదారులకు సంతృప్తి కలిగించడం అనే అంశాలను కేంద్రంగా సమావేశమైన రైల్వే జనరల్ మేనేజర్లు ప్రధానంగా చర్చించారు మూడు రోజులు జరిగే ఈ సమావేశాన్ని రైల్వేశాఖ మంత్రి శ్రీ సి.ఎమ్. పూనాచా ప్రారంభించారు.

అదుపాటులో నున్న పరిధులలోనే వ్యయాలకులకు సాధ్యమైనన్ని ఎక్కువ సౌకర్యాలు కల్పించడం అవసరమని శ్రీ పూనాచా చెప్పారు. ప్రజలకోసమని హిత పథకాలు నెరవేర్చుకోవడం కూడా చాలా అవసరమని ఆయన చెప్పారు. జాతీయాదాయాభివృద్ధి కృషిలో రైల్వేలువహించే ప్రముఖపాత్రగూర్చి ప్రజలకు ప్రత్యేకించి యువకులకు వివరించి చెప్పడం అవసరమని ఆయన చెప్పారు. ఆందోళనలు, ఉద్యమాలు పారదర్శి మెనప్పుడల్లా ఉద్యమకారుల గోవానికి గురియవుతున్న ఈఅమూల్య జాతీయ సంపదను పరిరక్షించడం [illegible] మని ఆయన అన్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలలలో ఒక కోటి రూపాయల వరకు మాత్రమే ఖర్చు తగ్గించగలగినట్టు గురించి రైల్వేలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యాను సవాణా చార్జీలు హెచ్చింపు అంచనా వేసుకొన్న విధంగా అమలు జరగకపోవడం దృష్ట్యా వ్యయకర్తిని సాధ్యమైనంత ఎక్కువగా నిరోధించాలని రైల్వేల మంత్రి చెప్పారు.

దేశంలో ఇంకా ఆర్థిక మాంద్యస్థితి కొనసాగుతూనే ఉండడంవల్ల ప్రస్తుత సంవత్సరంలో ప్రయాణీకుల సంఖ్య ఆశించినంతగా పెరగడం లేదని ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ జి. డి. ఖండేల్‌వాల్ చెప్పారు.

రైల్వేల గురించి ప్రజలలో సరికి ప్రాయం పెంపొందించడానికి ప్యాసింజర్ రైలు పెట్టెల నిర్మాణం త్వరిత గతిని జరిపించాలని అవసరమైతే కొత్త ఉత్పత్తి దార్లను ప్రోత్సహించడం ద్వారా ఈ పనిని చేరవేర్చాలని శ్రీ ఖండేల్‌వాల్ చెప్పారు.

17 తేదీలోగా బంగాల్‌లో మంత్రివర్గాన్ని మార్చకపోతే శాసనోల్లంఘన ఉద్యమం

కేంద్రానికి ఐక్యసంఘటన, సంగ్రామ సమితి సంయుక్త సమావేశం హెచ్చరిక

కలకత్తా, డిసెంబర్ 3 (పి టి ఐ)

డిసెంబర్ 17వ తేదీలోగా కేంద్ర ప్రభుత్వం తమ కోర్కెలను అంగీకరించకపోతే సామూహికంగా నిరాహారదీక్షలను ఉద్యమించాలని ఐక్య సంఘటన రాష్ట్రీయ సంగ్రామ సమితి సంయుక్త సమావేశంలో నిర్ణయించారు

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థపట కేంద్ర ప్రభుత్వానికి ఇసుమంతైనా గౌరవం ఉంటే వెంటనే మంత్రివర్గాన్ని అధికారంనుండి తొలగించాలని గవర్నరును పదవీచ్యుతుడిని చేయాలనీ ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీని తిరిగి అధికారం అప్పగించాలనిఐక్యసంఘటన రాష్ట్రీయ సంగ్రామ సమితులు సమావేశానంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో కోరారు.

ప్రతిమటన ఉద్యమం సందర్భంగా అరెస్టయిన వారందరినీ విడుదలచేయాలని కూడా ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

డిసెంబర్ 17వతేదీలోగా ఈకోర్కెలన్నింటినీ కేంద్రం ఆమోదించితీరాలని ప్రకటనలో పేర్కొన్నారు

కేంద్రం తమకోర్కెలను అంగీకరించకపోతే శాసనోల్లంఘన ఉద్యమాన్ని సాగిస్తామని ఐక్య సంఘటన ప్రతినిధి ఒకరు నేటి రాత్రి వివరించారు.

బెంగాలులో నేడు మరి 8 మంది మంత్రుల ప్రమాణ స్వీకారం

కలకత్తా డిసెంబర్ 3 (పి.టి.ఐ)

మరి ఎనిమిదిమంది పి. డి. ఎఫ్. సభ్యులు రేపు పి. సి. ఘోష్ మంత్రివర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగిన బెంగాల్ మంత్రివర్గ విస్తరణ జరుగుతుంది.

రేపు మధ్యాహ్నం 3 గంటలకు రాజ్‌భవన్‌లో జరగే ఉత్సవంలో వారు ప్రమాణ స్వీకారాలు చేస్తారు.

కొత్తగా మంత్రివర్గంలోకి రానున్న 8 మందిలో నలుగురికి క్యాబినెట్ హోదా, నలుగురికి సహాయమంత్రుల హోదా ఉంటుంది.

యు. ఎఫ్. ప్రభుత్వాన్ని గవర్నర్ బర్తరఫ్ చేసిన అనంతరం నవంబర్ 21వ

మిగతా 4 వ పేజీలో

మహాజన్ కమిషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా ఆందోళనోద్యమం

సంపూర్ణ మహారాష్ట్ర సమితి సమావేశ నిర్ణయం

కొల్హాపూర్ డిసెంబర్ 3 (పిటిఐ యు.యన్.ఐ)

మహారాష్ట్ర - మైసూరు సరిహద్దు వివాదంపై మహాజన్ కమిషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా ఆందోళన జరపాలని నిన్న ఇక్కడ దాదాపు 20 వేల మంది ప్రజలు హాజరైన సమావేశంలో సంపూర్ణ మహారాష్ట్ర సమితి వాయకులు ఉద్ఘోషించారు.

సంపూర్ణ మహారాష్ట్ర సమితి అధ్వర్యంలో రెండు రోజులు జరిగే ఈ సమావేశాలకు మహారాష్ట్రలో వివిధ ప్రాంతాలనుండి ఎనిమిదివేల మంది డెలిగేట్లు హాజరైనారు.

పూనా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పాచ్. వి. పటాస్కర్ సమావేశాన్ని ప్రారంభిస్తూ, మహారాష్ట్ర-మైసూరు సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి రాజ్యాంగబద్ధమైన అవకాశాలను చర్యలు గైకొని సరిహద్దు ప్రాంతంలోని మరాఠీ ప్రజలకు జరిగిన అన్యాయాన్ని తొలగించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు

అంతకుముందు డాక్టర్ పటాస్కర్ నాయకత్వంలో, పట్టణంలో ముఖ్య వీధుల గుండా బహిరంగ మైన ఊరేగింపు జరిగినది.

కాంగ్రెస్ సభల ఎదుట ఆందోళనకు నిర్ణయం

వచ్చే నెల సాంగ్లీలో కాంగ్రెస్ సభలు జరిగినపుడు మహాజన్ కమిషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా ఆందోళన జరపడానికి సంపూర్ణ మహారాష్ట్ర సమితి కార్యవర్గం నిర్ణయించినది.

ఈ నెల 17వ తేదీ సాంగ్లీలో జరిగే కార్యవర్గ సమావేశంలో ఈ కార్యక్రమానికి తుదిరూపం ఇస్తారు.

జనవరి 19వ తేదీ 'మహారాష్ట్రబంద్' జరపడం సాంగ్లీ పట్టణానికే చేరే అన్ని రోడ్లలో ప్రదర్శనలు నిర్వహించడం కార్యక్రమంలో భాగాలుగా ఉన్నాయి

అఖిలభారత స్థాయిలో పోటీ పరీక్షలలో ఇంగ్లీషుతో పాటు హిందీకి సమానప్రతిపత్తి కల్పించాలని కార్యవర్గం మరో తీర్మానంలో కోరినది.

పశ్చిమ బెంగాల్ లో అజయ్ ముఖర్జీ మంత్రివర్గం బర్తరఫ్ పట్ల కార్యవర్గం నిరసన ప్రకటించినది.

లాంచి ప్రమాదంలో 60మంది ప్రయాణీకుల పాడతెలియని స్థితి

రంగూన్ డిసెంబర్ 3 (రాయిటర్)

అరాకాన్ కొస్తా ప్రాంతంలో మొన్న మునిగిపోయిన ఒక లాంచిలోని 60 మంది ప్రయాణీకుల జాడ తెలియ లేదని ఇక్కడకు వార్త చేరింది. ఆ లాంచిలో మొత్తం నందమంది ప్రయాణీకులు ఉన్నారు

జర్నలిస్టుల సమాఖ్య కార్యవర్గ సభ్యుడుగా ఎమ్. చలపతిరావు

బొంబాయి డిసెంబర్ 3 (యు.ఎన్.ఐ)

భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య జాతీయ కౌన్సిల్ లోను, కార్యవర్గంలోను సభ్యుడుగా నేషనల్ హెరాల్డ్" సంపాదకుడు శ్రీ ఎమ్. చలపతిరావును నామినేట్ చేసినట్లు అధ్యక్షుడు శ్రీ వి ఎన్. భూషణరావు నేడిక్కడ ప్రకటించారు.

"సమాఖ్య సంస్థాగతోద్యమంలో తిరిగి మాలోచేరి నందుకు మేము సంతసిస్తున్నాము."

సిబ్బంది వేతనాల చెల్లింపునకై ఓవర్ డ్రాఫ్ట్

ఉస్మానియా యూనివర్సిటీకి ఆర్థికంగా విషమ స్థితి

హైదరాబాద్ డిసెంబర్ 3 యు.ఎన్.ఐ

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్థిక పరిస్థితులు విషమించడం వల్ల ఈ నెల ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికై మరుగారు వేడు లక్షల రూపాయలవరకు ఓవర్ డ్రాఫ్ట్ తీసుకొన్నది.

రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన బాకీ గ్రాంటులను పూర్తిగా విడుదల చేయకపోవడం వల్ల ఈ విషమ పరిస్థితి ఏర్పడిందని యూనివర్సిటీ ప్రతినిధి చెబుతున్నారు.

రాష్ట్రప్రభుత్వం 1965-66 సంవత్సరంలో 40లక్షల రూపాయలు విడుదల చేయలేదని ఈ సంవత్సరం (67-68) కూడా ఇంతవరకు సుమారు 19లక్షలు మాత్రమే విడుదల చేసిందని ఈ ప్రతినిధి చెబుతున్నారు.

ప్రస్తుత విషమ స్థితినుండి బయటపడడానికై తనకున్న 25 లక్షల రూపాయల నెక్యూరిటీలను అమ్మివేయాలని కూడా యూనివర్సిటీ తలపోస్తున్నది.

మౌలాలి రైల్వేకాలనీ ఆంధ్రసంఘం

సికింద్రాబాద్, డిసెంబర్ 3

మౌలాలి కొత్తరైల్వే కాలనీ ఆంధ్ర సంఘం వార్షికోత్సవ సమావేశంలో ఈ క్రింద పేర్కొన్నవారితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ టి. వెంకటేశ్వరరావు
ఉపాధ్యక్షుడు: శ్రీ కె.మధుసూదనరావు
కార్యదర్శి: శ్రీ కె చెంచయ్య సహాయ కార్యదర్శి: శ్రీ ఎం. కోదండరావు;
కోశాధికారి: శ్రీ బి. హరనాథరావు;
సాంస్కృతికవిభాగం ఇన్ఛార్జి: శ్రీ ఎం. నరసింహశాస్త్రి; లలితకళల విభాగ ఇన్ఛార్జి: శ్రీ ఎన్. పెంచలయ్య.

నలుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

కృష్ణాజిల్లాలో రెండవ పంటకు నీరు సరఫరాకై ఉత్తర్వు

మచిలీపట్టణం, డిసెంబర్ 3 (పిటిఐ)

కృష్ణా జిల్లాలోని బందరు, నందిగుడివాడ తాలూకాలు. గన్నవరం తాలూకాలలోని మొత్తం లక్షా 50 వేల ఎకరాల భూమికి రెండవ పంటకు నీరు సరఫరా చేయడానికై జిల్లా కలెక్టర్ ఉత్తర్వు జారీ చేసారు.

బెంగాల్ మంత్రివర్గం విస్తరణపై 7 న నిర్ణయం

ముందుగానే ప్రాతినిధ్యానికై పి.డి.యఫ్. సభ్యుల పట్టుదల

కలకత్తా, డిసెంబర్ 3 (యు.ఎన్.ఐ)

పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంలో పి.డి.యఫ్.కు చెందిన మరి నలుగురు సభ్యులను వచ్చేవారం చేర్చుకోవాలన్నట్లు అపోజిషన్ వర్గాలవారు చెప్పారు.

ఢిల్లీలో రెండు రోజులపాటు చర్చలు జరిపి ఈ నెల 7వ తేదీన ముఖ్యమంత్రి పి.సి. ఘోష్ ఇక్కడకు తిరిగి వచ్చిన అనంతరం ఆ విషయంపై తుదినిర్ణయం గైకొంటారు.

ఈ నెల 5వ తేదీన ఆయన ఢిల్లీ వెడుతున్నారు. ప్రధాని హోంమంత్రి ఆహార మంత్రులతో ఆయన చర్చలు జరుపుతారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ సలహాదారు కార్యదర్శి శ్రీ యు.యన్. బాను కూడా ఆయన వెంటవస్తారు.

తమ మంత్రివర్గంలో కాంగ్రెస్ త్వరగా చేరేటట్లు చూడవలసినదిగా కేంద్ర నాయకులను ఘోష్ అభ్యర్థిస్తారనికూడా తెలుస్తున్నది. కాంగ్రెస్ సభ్యులతోనే వీలైనంత త్వరలో మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయాలని శ్రీ ఘోష్ ఆశాభిప్రాయపడుతున్నారు.

కాంగ్రెస్ సభ్యులతోను కూడా కలుపుకొని సంపూర్ణమైన సంఖ్యతో మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసేవరకూ ఆగితే తనకు తగు ప్రాతినిధ్యం లభించదేమోనని పి.డి.యఫ్ వర్గాలవారు భయపడుతున్నారు అందువల్లనే వచ్చేవారం మంత్రివర్గంలో కొత్త సభ్యులను తప్పక చేర్చుకోవాలని వారు పట్టుబడుతున్నారు.

బెంగాల్ మంత్రివర్గంలో ప్రస్తుతం ముగ్గురు సభ్యులు మాత్రమే ఉన్నారు.

కొలంబో పథకం సలహాసంఘ సమావేశం

న్యూఢిల్లీ డిసెంబర్ 3

ఈ నెల 4 నుండి 8వ తేదీ వరకు రంగూన్‌లో జరిగే కొలంబో పథక విషయాల సలహాసంఘ 18వ సమావేశానికి హాజరయ్యే భారత ప్రతినిధి వర్గానికి ఆర్థిక మంత్రిత్వశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ నాయకత్వం వహిస్తారు ఆసియా దక్షిణ అగ్నేయ ప్రాంతాలలో ఆర్థికాభివృద్ధి ప్రగతిని ఈ సమావేశంలో సమీక్షిస్తారు.

హనుమకొండలో స్టేట్ బ్యాంక్ సిబ్బంది సంఘ వార్షికోత్సవం

హనుమకొండ, డిసెంబర్ 3

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ స్టాఫ్ అసోసియేషన్ యేర్పడి యిరవది సంవత్సరములు అయినది ఈ యిరవది సంవత్సరములలో అది సాధించిన ప్రగతిని పురస్కరించుకొని నిహనుమకొండలో హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ సిబ్బంది సంఘం ఆధ్వర్యాన సిబ్బందిసంఘం 20వ వార్షికోత్సవ వేడుకలు అతి వైభవముగా జరుపుకున్నారు.

ఈ సందర్భంలో జరిగిన కార్యక్రమమునకు ప్రాంచి మేనేజరు శ్రీ వి. యన్.యన్ శర్మగారు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా పౌరసంబంధాల అధికారి సుప్రసిద్ధకవి శ్రీ స్వి. కృష్ణారావు విచ్చేసారు.

శ్రీ వి. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ సిబ్బంది సంఘం ఒక ప్రత్యేక చరిత్రను సంతరించుకున్నదని ఈ సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతులు కలవని సభ్యుల ఐకమత్యమే దీనికి కారణమని అన్నారు హనుమకొండలో బ్యాంకు ఉద్యోగులు నివసించడానికి కాలనీ నిర్మించుకోటానికి మంచి అవకాశములు ఉన్నాయని సిబ్బంది సంఘం ఈ విషయంలో కృషి ప్రారంభిస్తే ఈ కృషిలో తమ సహకారం ఉంటుందని అన్నారు.

తరువాత శ్రీ వై.యన్. మూర్తి ప్రసంగిస్తూ యీ ఉత్సవాలను జరుపుకొనడములో గల ఔచిత్యాన్ని ప్రాధాన్యాన్ని వివరించారు. "ప్రగతి పథ లో అన్న శీర్షికతో తాము వ్రాసిన కవితను చదివి సభికులను రంజింప జేసారు

శ్రీ యస్. వెంకటేశ్వరరావు సిబ్బంది సంఘం కార్యకలాపాలను సమీక్షించారు.

అధ్యక్షులు శ్రీ వి. యస్. యన్ శర్మగారు సిబ్బంది సంఘంలో తనకు గల పూర్వసంబంధాన్ని వివరిస్తూ తాము ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పుడే అసోసియేషన్ రిజిస్టరు అయినదని అన్నారు. సభ్యులకు తమ సహకారం యెల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

సహాయ కార్యదర్శి శ్రీ కె. రవీందర్ వందన సమర్పణ చేశారు.

అల్పాహార విందుతో కార్యక్రమము ముగిసినది.

పంచాంగం

సోమవారం, డిసెంబర్ 4

స్వస్తిశ్రీ శోభకృత్ సంవత్సరం దక్షిణాయనం శరదృతువు కార్తీక మాసం శుక్ల పక్షం తిథి మధ్యాహ్నం గం 12-54 నిలవరకు తదుపరి చవితి పూర్వాషాఢ సాయం గం 6 21 నిలవరకు తదుపరి ఉత్తరాషాఢ వర్జ్యం రాత్రి గం 1-04 నిల నుండి గం 2-36 నిల వరకు

ఉదయము కొత్త వ్యాపారములు ప్రారంభమునకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్వీకృతులకూ కేదారగౌరీ వ్రతమునకూ యోగినీ వాసము మార్పులకూ శుభము

మధ్యాహ్న సాయంసమయములు పశుపోషణ ప్రయత్నములకూ శుభము కాదు వ్యాపార సంబంధవిషయములు సంగీత నాటక కలసంబంధ విషయములు ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములు స్వీకృతులకూ హిరణ్యగర్భములు శుభఫలితమనియు నూనెలు నూనెగింజలు ధాన్యములు నుండుము వెండి ప్రతి జనపనార స్టాకులు, షేర్లు ధర తగ్గును.

శ్రీనివాసాచారి స్వదేశానికి తిరిగి రాక

ఆంధ్రభూమి ప్రతినిధి
హైదరాబాద్ డిసెంబర్ 3

వెలూరు, అదిలాబాద్, ఖమ్మం వరంగల్, గుంటూరు జిల్లాలలో జిల్లా కలెక్టర్ గా, జిల్లా మేజిస్ట్రేట్ గా రాష్ట్ర అర్బన్ గృహ నిర్మాణ స్థానిక వ్యవహారాలశాఖ సంయుక్త కార్యదర్శిగా పనిచేసిన శ్రీ వి శ్రీనివాసాచారి ఐ.ఏ.యస్ అమెరికాలో అధ్యయన పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చారు

సాధారణ పరిపాలన, సిబ్బంది పరిపాలన, మానవశక్తి వినియోగం అభివృద్ధి ఉపాధి కల్పన శిక్షణ కార్యక్రమాలపై అమెరికాలో స్థానిక అధికారులతో చర్చలు జరిపి పరిస్థితులను పరిశీలించారు

న సాయిటెల్స్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్ ను హార్వర్డ్ టోరంటో, కొలంబియా న్యూయార్క్, వాషింగ్టన్ రూట్గెర్స్ విశ్వవిద్యాలయాలను ఆయన సందర్శించారు.

ఇంతేగాక ఫోర్డు మోటారుఫ్యాక్టరీ జనరల్ మోటార్స్ వారి ఫ్యాక్టరీ క్రైస్లర్ కంపెనీ బోయింగ్ కంపెనీ, లాక్ హీడ్ కంపెనీ వెస్టింగ్ హౌస్ కంపెనీ జనరల్ ఎలక్ట్రికల్ కంపెనీల, ఫ్యాక్టరీలను సందర్శించారు. నాసా అంతరిక్ష ప్రయోగ కేంద్రం అమెరికా అణుశక్తి కమిషన్ ప్రధాన కేంద్రాన్ని కూడా సందర్శించారు.

జ్యూరిచ్, ఫ్రాంక్ ఫర్ట్, బెర్లిన్, లండన్ పారిస్ వాషింగ్టన్, న్యూయార్క్, బోస్టన్ ఫిలడెల్ఫియా మాంట్రియల్ టోరంటో. అట్లాంటా, పిట్స్‌బర్గ్, డెట్రాయిట్, లాస్ ఏంజిల్స్ సాన్ ఫ్రాంసిస్కో, స్యాటిల్ డిట్రాయిట్ హిట్స్‌విల్ వాక్స్‌విల్, మియామి, కేప్ కెన్నెడీ హోనోలులూ, టోక్యో, ఒసాకా హాంగ్ కాంగ్ బాంగ్ కాక్ మొదలగు 40 నగరాల మీదుగా దాదాపు 80 విమాన కంపెనీలకు చెందిన విమానాలలో ప్రయాణం చేసారు.

ప్రొఫెసర్ సన్సల్లర్ డాక్టర్ మెత్రాయ్, బ్యాంకు వ్యవహారాల కమిటీ జనరల్ ఉపాధ్యక్షులు రాకెట్ వ్యవహారాల అర్జున్ రాల్డ్ మెక్నమారాలను శ్రీ శ్రీనివాసాచారి కలుసుకున్నారు.

వాషింగ్టన్ లోగల అమెరికన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఇన్స్టిట్యూట్ లోనూ నర్సింగ్ మేనేజ్‌మెంటు ఇన్స్టిట్యూట్ లోనూ. శ్రీ వి శ్రీనివాసాచారి సభ్యులుగా ఎన్నికైనారు. పర్యటన విశేషాలు అనుభవాలను గురించి ఆయన ప్రసంగాన్ని అమెరికా రేడియో వారు రికార్డు చేసారు. 90రోజుల పర్యటనలో ఆయన ప్రపంచమంతా చుట్టి వచ్చారు

లాస్ ఏంజిల్స్‌లోనూ, డెట్రాట్ లోనూ లయన్స్ క్లబ్ సమావేశాలలో సాన్ ఫ్రాంసిస్కో లో రోటరీ క్లబ్ సమావేశం లోనూ శ్రీ శ్రీనివాసాచారి ప్రసంగించారు.

సాంస్కృతిక బృందాల మార్పిడి పథకంతో గూఢచారి చర్యలు

అమెరికాపై రష్యా ఆరోపణ

మాస్కో, డిసెంబర్ 3 (యు.యన్ ఐ)

అమెరికా రష్యాలమధ్య సాంస్కృతిక బృందాలు కళాకారుల బృందాల కార్యక్రమాన్ని అమెరికా గూఢచారి సంస్థతన కార్యకలాపాలకై వినియోగించుకుటున్నదని రష్యా విమర్శించినది.

కళాకారులనే పేరుతో, క్రీడాకారులనే పేరుతో, యాత్రికుల పేరుతో అమెరికానుండి గూఢచారులను పంపుతున్నారనీ, నాదేల్యా అనే రష్యన్ వారపత్రికలో ప్రచురించిన వ్యాసంలో పేర్కొన్నారు.

అమెరికా గూఢచార సంస్థ ఏజంట్లు రష్యాలో సాగిస్తున్న గూఢచార కలాపాలకు ఉదాహరణగా పెక్కు సంఘటనలను పేర్కొన్నారు.

మాస్కోలో సంగీతకచేరీ చేయడానికై అమెరికానుండి వచ్చిన వాద్య బృందంలో సభ్యులైన కళాకారుల ద్వారా సోవియట్ వ్యతిరేక సాహిత్యాన్ని పంపడాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు.

పైగా అమెరికాలో ప్రదర్శనలు ఇవ్వడానికి వెళ్ళే రష్యా కళాకారులకు అమెరికా గూఢచారులనుదుబాసీలుగా నియమిస్తున్నారు.

అమెరికాలో కొన్ని కుటుంబాల వారిదగ్గర అతిథులుగా వెళ్ళిన సోవియట్ పౌరులను సోవియట్ వ్యతిరేక భావాలను నూరిపోస్తున్నారు.

రష్యాలో అమెరికాపదాన ఏర్పాటు చేసే వివిధ ప్రదర్శనలలోమార్గదర్శిగా వివరణకర్తలుగా కూడా గూఢచారులనే నియమిస్తున్నారు.

బెంగాల్‌లో రాష్ట్రపతి పాలనేపరిష్కారమార్గం

బీహార్ మాజీ గవర్నర్ అయ్యంగార్ అభిప్రాయం

విజయవాడ, డిసెంబర్ 3 యు.ఎన్.ఐ

"పశ్చిమ బెంగాల్ లో ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడం ఒక్కటే పరిష్కారమార్గంగా కనిపిస్తున్నది" అని బీహార్ గవర్నర్ పదవీ విరమణ చేసి స్వస్థలమైన తిరువతికి తిరిగి వెడుతూ శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేడిక్కడ అన్నారు.

విజయవాడ స్టేషన్‌లో పత్రికాప్రతినిధులు తనను కలుసుకోగా ఆయన పైవిధంగా అన్నారు.

శాసనసభ్యులు పార్టీ ఫిరాయించడమనేది పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమించిందని ఆయన అన్నారు.

"ఈ పోకడను వెంటనే అరికట్టాలనీ పార్టీలు మారడం అనేదిగా ప్రజలపై కన్నా వ్యక్తిగత ప్రయోజనాలకోసమే జరుగుతున్నది" అని ఆయన అన్నారు.

వియత్నామ్‌యుద్ధంపట్ల ఫ్రెంచి విదేశాంగ మంత్రి ఆందోళన

టోక్యో డిసెంబర్ 3 (ఎ. పి)

వియత్నామ్ యుద్ధంపట్ల ఫ్రెంచి విదేశాంగమంత్రి మాలిస్ తీవ్ర ఆందోళన ప్రకటించారు. శాంతియుతంగా ఆ సమస్య పరిష్కారం కావడం అనివార్యమని ఆయన అన్నారు.

చైనా వియత్నామ్, జపాన్, రష్యా సంబంధాలు అగ్రరాజ్యాలు అభివృద్ధి యూరప్ పరిస్థితి మొదలైన అంశాలపై తాము టోక్యోలో జరిపిన చర్చలపట్ల ఆయన హర్షం ప్రకటించారు.

వియత్నామ్ సమస్యను ఏవిధంగా పరిష్కరించాలనే విషయంపై ఆయన తమ వైఖరి ప్రకటించలేదు.

చైనా సాంస్కృతిక విప్లవం ఎంత కాలం కొనసాగుతుందో చెప్పలేమనీ, అయితే అది కొనసాగినంత కాలం అంతర్జాతీయ వ్యవహారాలలో చైనా ఎక్కువగా పాల్గొనలేదని ఆయన చెప్పారు.

జపాన్, సోవియట్ సంబంధాలు మెరుగు పడడంపట్ల ఆయన హర్షం ప్రకటించారు.

రక్షణ పరికరాలలో త్వరలో స్వయం సమృద్ధి సాధన

స్వరణ్ సింగ్ ప్రకటన

చండీగఢ్, డిసెంబర్ 3 పిటిఐ

ఆధునిక ఆయుధ సామగ్రులఉత్పత్తి విషయంలో దేశం త్వరలో స్వయం సమృద్ధిని సాధించగలదని రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు

దేశంలో సాంకేతికపరంగా కోట్లకు పైగా విలువగల రక్షణ పరికరాలు తయారౌతున్నాయని ఆయన చెప్పారు

తేలికరకం ఆయుధాలను ఎగుమతి చేయగలస్థితికి రాగలిగామని ఆయన అన్నారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో కొత్తయత్నాలకు ప్రాధాన్యతనిస్తూ ఆయన ఈవిధంగా అన్నారు.

సుకర్నోకు గృహ నిర్బంధం

జకార్తా డిసెంబర్ 3 (రాయిటర్)

పదవిచ్యుతుడైన సుకర్నోను ఇక్కడి 40మైళ్ళదూరంలోని బోగోర్ వద్దఉన్న సొంత గృహనిర్బంధంలో ఉంచారని సైనికవర్గాలద్వారా తెలుస్తున్నది.

బోగోర్ జిల్లా సైనికాధికారులనుండి ప్రత్యేకానుమతి పొందనిదే సుకర్నో అసౌధం వదలివెళ్ళరాదని సైనిక ప్రభుత్వ ఆదేశించినట్లు తెలుస్తున్నది

జకార్తాలోని వివిధ ప్రాంతాలలో ప్రజలకు సుకర్నోపై ఇంకా అభిమానం ఉండడమే ప్రభుత్వ చర్యలకు కారణం.

వియత్నామ్‌యుద్ధంపట్ల మంత్రి ఆందోళన

టోక్యో డిసెంబర్ 3 (ఎ. పి)

వియత్నామ్ యుద్ధంపట్ల ఫ్రెంచి విదేశాంగమంత్రి మాలిస్ తీవ్ర ఆందోళన ప్రకటించారు. శాంతియుతంగా ఆ సమస్య పరిష్కారం కావడం అనివార్యమని ఆయన అన్నారు.

చైనా వియత్నామ్, జపాన్, రష్యా సంబంధాలు అగ్రరాజ్యాలు అభివృద్ధి యూరప్ పరిస్థితి మొదలైన అంశాలపై తాము టోక్యోలో జరిపిన చర్చలపట్ల ఆయన హర్షం ప్రకటించారు.

వియత్నామ్ సమస్యను ఏవిధంగా పరిష్కరించాలనే విషయంపై ఆయన తమ వైఖరి ప్రకటించలేదు.

చైనా సాంస్కృతిక విప్లవం ఎంత కాలం కొనసాగుతుందో చెప్పలేమనీ, అయితే అది కొనసాగినంత కాలం అంతర్జాతీయ వ్యవహారాలలో చైనా ఎక్కువగా పాల్గొనలేదని ఆయన చెప్పారు.

జపాన్, సోవియట్ సంబంధాలు మెరుగు పడడంపట్ల ఆయన హర్షం ప్రకటించారు.

మంత్రి వర్గంలో చేరకుండానే మోహన్ వర్గానికి మద్దతు

కాంగ్రెస్ పై విరిపై కామరాజ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (యు.ఎన్ ఐ)

వచ్చేనెల మొదటివారంలో సాంగ్లీలో జరిగే ఎ.ఐ.సి.సి సమావేశాలలో చర్చించడానికిగా ఉద్దేశించిన తీర్మానాలను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈ నెలాఖరున పరిశీలిస్తుంది

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ రేపు లేదా తేదీన మద్రాసు వెళ్ళి ఈ నెల మూడవ వారంలో ఇక్కడికి తిరిగివస్తారు

కాంగ్రెస్ పార్టీ బెంగాల్‌లో డాక్టర్ ఘోష్ నాయకత్వంగల ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ తో సంకీర్ణ మిశ్రమ ప్రభుత్వాన్ని నెలకొల్పాలన్న సూచనను పరిశీలించడానికి కాంగ్రెస్ పార్లమెంటరీ సమావేశం ఈ పాలన్న ప్రతిపాదన ఏదీ లేదని శ్రీ కామరాజ్ నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

బెంగాల్‌లో పి.సి.ఘోష్ మంత్రివర్గంలో సభ్యులుగా కాంగ్రెసువారు చేరగల అవకాశం ఉన్నట్లు వెలువడిన వార్తలపై ఎ.ఐ.సి.సి. "అయిటనే ఉటూ ఘోష్ మంత్రివర్గాన్ని సమర్థించాలని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నిర్ణయించినది" అని శ్రీ కామరాజ్ అన్నారు.

కాంగ్రెసువారు మంత్రివర్గంలో చేరాలంటే పార్లమెంటరీ అనుమతి అవసరమనీ బెంగాల్ శాసనసభ కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ఈ విషయంలో ఎట్టి అభ్యర్థన చేయలేదనీ శ్రీ కామరాజ్ చెప్పారు.

దొంగరవాణా చేస్తున్న 70 బస్తాల చక్కెర మద్దూరులో జప్తు

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్ డిసెంబర్ 3

ఒక లారీలో 70 బస్తాల చక్కెరను లోపలి నింపుకుని పై భాగానకొన్ని కాయిలు సంచులు నింపుకుని మహారాష్ట్ర ప్రాంతానికి చేరవేయుటకు ప్రయత్నించగా మద్దూరు, చెక్‌పోస్టు అధికారులు ఊలారీని వెంబడించి పట్టుకున్నారు లారీ డ్రైవరు, క్లీనరు పరారయినారు. అధికారులు చక్కెర సంచులను లారీతో సహా జప్తు చేసి కేసు రిజిష్టరు చేసారు.

మద్దూరులో గిన్నింగ్ మిల్లు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్, డిసెంబర్ 3

మద్దూరులో బుధవారమునాడు జిల్లా కలెక్టర్ శ్రీ టి. యల్. శంకర్ జిన్నింగ్ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం జరిపినారు అనతి కాలములోనే మరికొన్ని చిన్న కర్మాగారములు కూడా ఈ ప్రాంతంలో నెలకొల్పబడగలవని మద్దూరు తాలూకాలోని పీదరికం, నిరుద్యోగం తొలగిపోగలదని నిజామాబాద్ జిల్లాలో 1968 సంవత్సరములో పెక్కు సూతన కర్మాగారాలు నెలకొల్ప బడగలవని కలెక్టరు వెల్లడించారు.

మద్దూరు పంచాయితీ సర్పంచ్ అధ్యక్షులు రామనాథ్ సమ్మేళనాలు, మండల్ శాసనసభ్యులు నాగనాథ్ తమ్మేళారు కూడా ఉపన్యసించారు.

జి. సి. ఐ. ఎం. పరీక్షలు

హైదరాబాద్ డిసెంబర్ 3

మోడరన్ మెడిసిన్ మెటీరియా మెడికా జి. సి. ఐ ఎమ్ కోర్సు ఆయుర్వేద యూనానీలో ప్రభుత్వ పరీక్షలు ఆంధ్రప్రదేశ్ 1967 డిసెంబరు 22వ తేదీ పరీక్షలు జరుపుటకు నిర్ణయించడానికి అఖరు రోజు 1967 డిసెంబరు 16 వ తేదీ ఫీజు మొత్తం రు 10. రు 2ల విలంబన రుసుముతో 1967 డిసెంబరు 11 వరకు కూడా ఫీజు చెల్లించవచ్చు. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలు నిజామియా తిబ్బీ కళాశాలలు ప్రిన్సిపాల్స్ ఫీజు వసూలు చేసుకుంటారు. ఈ సరికి తరువాత మరోపరీక్ష మాత్రమే జరుగుతుంది.

పాకిస్తాన్ పార్లమెంటు సమావేశారంభంలో ప్రతిపక్షాల బహిష్కారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ శీతాకాల సమావేశం మొన్నటిరోజున తీవ్ర సంఘటనలతో ప్రారంభమైనది.

పాకిస్తాన్ రేడియో ప్రసారంచేసిన సమాచారాన్ని బట్టి, ఇద్దరు ప్రతిపక్ష సభ్యులను బలవంతగా సభలోనుండి అధికారులు తొలగించారనీ దానికి ప్రతిపక్ష సభ్యులు యావన్మంది నిరసన సూచకంగా వాకౌట్ జరిపారని తెలుస్తున్నది

ప్రశ్నోత్తరాల సమయంలో ఇండిపెండెంట్ సభ్యుడొకరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకురాగా స్పీకర్ అనుమతి నిరాకరించడంతో ఈ వివాదం చెలరేగింది

అప్పుడు ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు చేసిన విన్నపాలకు అభ్యంతరం తెలుపుతూ సభను డి వెడలగ వలసిందిగా వారిని స్పీకర్ కోరారు

ఆ దశలో తాను ప్రసంగించదలచినట్లు ప్రతిపక్ష నాయకుడు శ్రీ నూరుల్ అమీన్ తెలుపగా తమ అభిప్రాయానుసారం ప్రతిపక్ష సభ్యులిద్దరూ సభలోను డి వెళ్ళిపోవలసిందేనని స్పీకర్ అన్నారు

స్పీకర్ ఆదేశాన్ని వారు దిక్కరించడంతో సార్జెంట్ సమీపించి వారిద్దరిని బలవంతగా సభను డి గెంటించి వేశారు.

దానితో ప్రతిపక్ష సభ్యులు యావన్మంది సభనుండి నిష్క్రమణజరిపి ఆ రోజు తిరిగి రానేలేదు.

జనసుధార్ సమితి ఎన్నికలు

హైదరాబాద్ డిసెంబర్ 3 (యు.ఎన్.ఎస్)

నీలోరామ్ పేట సుల్తాన్ బజార్ పాత బస్తీ రామకోటి, సీతారాంబాగ్, అశోక్ నగర్, బోయిగూడా ప్రాంతాల ప్రతినిధులు ఇటీవల రామమందిరంలో సమావేశమై జనసుధార్ సమితికి జరిపిన ఎన్నికలలో సమితి కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు

అధ్యక్షులు ఉపాధ్యక్షులు శ్రీయుతులు దేవేంద్రనాథ్ బానోట, చంద్రశేఖర్ యాదవ్ వార్దాపారధి, ప్రధాన కార్యదర్శి శ్రీ జి. జగత్‌దాస్, సహాయ కార్యదర్శి శ్రీజి ముత్యాలు కోశాధికారి శ్రీ ఆర్. సి భక్తగిరి సమావేశంలోని వివిధ వరాలవ్యక్తుల సభ్యత్వాన్ని స్వీకరించడానికి ఈ సమితి కృషి చేస్తుంది.

యోగసాధన ద్వారా శరీర రుగ్మతల నివారణ సాధ్యం

పతంజలి యోగపరిశోధన కేంద్రం కృషి

హైదరాబాద్ డిసెంబర్ 3 (పి.టి.ఐ.)

కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ ఇటీవల ఇక్కడ ప్రారంభోత్సవం చేసిన పతంజలి యోగ పరిశోధనా కేంద్రం దేశీయ ఔషధాల పరిశోధనా కేంద్రాలలో ఇప్పుడు కృషి ప్రారంభమైంది. దేశీయ వైద్య పరిశోధన మండలికి చెందిన యోగ విద్య ఉపసంఘ అధ్యక్షుడుపార్లమెంటు సభ్యుడు డాక్టర్ జి.ఎస్. మేల్కోటే పై విషయాన్ని నిన్న ఇక్కడ విలేకరులకు వెల్లడించారు.

ఈరెండు కేంద్రాల లక్ష్యాలు ఆయన వివరిస్తూ యోగసాధన ద్వారా వివిధ రకాల శరీర రుగ్మతలు నివారించగల వని ఆయన చెప్పారు. ఈ సర్దుతిలో ఇది వరకే కొన్ని ప్రయోగాలను చేయడమైనదన్నారు.

మధుమేహం వ్యాధితోనూ ఉయ వ్యాధి శ్వాసకోశాలలో పర్సుడేరుగ్రాల వల్లనూ పీడితులైన వారికి యోగసాధనాలద్వారా వైద్య చికిత్స చేయడమవుతున్నదని ఆయన తెలిపారు ఎలాంటి వైద్యచికిత్సకు లొంగని రక్త పోటు వల్ల బాధపడే వారికి కొన్ని రకాల వ్యాయామాలు జీర్ణకోశ వాపు ఉబ్బసం మొదలైన వ్యాధులనివారణకు ఎలాంటివైద్యచికిత్స లేదు. వీటినికూడా యోగసాధనాలద్వారా నివారించడానికి కృషి జరిగిందనీ ఈ కృషిద్వారా సత్ఫలితాలు అందినట్లయితే డాక్టర్ మేల్కోటే తెలిపారు.

కొంతమంది ప్రజలఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి వారికి కొన్ని యోగాసనాలు ప్రణాయామం పాఠాలలో తగు శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదన్నారు.

అయితే కార్యక్రమం అంతా ఒక క్రమపద్ధతిలో కొనసాగలేదనీ దీనికి దీని నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులో ఉంచలేదనీ డాక్టర్ మేల్కోటే అన్నారు. తన పరిశోధనకృషికి ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్న వైద్యులు వైద్యుల సహాయ సహకారాలను యోగపరిశోధన కేంద్రం కోరుతున్నట్లుఆయన పేర్కొన్నారు.

కేంద్రం ఇప్పుడు పరిశోధన కృషి

వాయిదాలపై వాచీలు

నెలకు రు: 20/- వాయిదాలపైన లెడిస్ అండ్ జెంట్స్ రోమర్, లాండన్ స్టైల్ వాచీలు. 25 జూవెల్స్ క్యాలండర్ వాటర్ ప్రూఫ్ అయితే డిజైనులలో రు: 175/-లకు లభిస్తాయి. వేడే మీ ఆర్డరు రిజర్వు చేసుకోండి.

TAJCO INDIA (AB-44)
P. BOX 1383, DELHI-6

నెలకు రు: 30/-

వాయిదాపైన ట్రాన్సిస్టర్

విరిగిపోనట్టి ప్లాస్టిక్ క్యాబినెట్ లో అమర్చిన నేషనల్ పోర్టబుల్ 8 బ్యాండ్ ఆల్ వరల్ ట్రాన్సిస్టర్ -

APPLY:
JAGSON AGENCIES (J-88)
P.B. 1212, DELHI-6.

ఏజంట్లు కావలెను

నెలకు రు 175/- మరియు 30/- మరియు కమీషన్ పైన మీ తీరిక సమయాలలో మా ప్రఖ్యాతిగాంచిన బ్యూటీ ఎయిడ్స్ ఫౌన్ టెన్ పెన్స్, వాచ్ స్టాంప్స్ మొదలగు 60 విధములైనవాటి అమ్మకానికి ఏజంటు కావలెను. ఉచిత నిబంధనలకు సమాధానపెట్టకు వ్రాయండి

WILLIAM FRANK & Co. (India)
P. B. 1088 (ABS) DELHI-6

1968 లో మీ అదృష్టము

ఏదైన ఒక పుష్పం పేరున్ను మీ పిలువబడు మాయున్ను వ్రాసిన ఒక పోస్టుకార్డు మాత్రం పంపండి. మీకు వచ్చే 12 నెలలోవ్యాపారంలో లాభనష్టములు ఉద్యోగంలో ప్రమోషను బదిలీ స్థానం వివాహం సంతాన మొదలైన వివరములు దిష్ట ప్రాపితగణలకుశాంతి విధానములతో పాటు రు. 1-25 పైసలకు పంపగలము. పోస్టేజి అదనం. ఒక సారి చూచిన మీకే తెలియగలదు.

Pt. DEV DUTT SHASTRI
Raj Jyothi, (A.B.S.)
P.B. 86, JULLUNDUR CITY.

"విద్యార్థుల సమ్మెలో టీచర్ల ప్రమేయం లేదు"

ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 3 (పి.టి.ఐ)

స్కూలు ట్యూషన్ ఫీజు హెచ్చింపు చర్యను వ్యతిరేకిస్తూ సమ్మె చేస్తున్న విద్యార్థులలో క్రమశిక్షణలో పెంచడానికి ఉపాధ్యాయులు బాధ్యులై నట్టువచ్చిన వాదుపట్ల ఆక్షేపణ తెలుపుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ పి. శ్యామసుందరరావు ఒక ప్రకటన చేసారు

ఈ బాధ్యతను ఉపాధ్యాయులపై వేయడానికి ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరమన్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ లోపించడానికి సమాజంలోని వ్యక్తులు, రాజకీయవాయకులుగా చలామణి అవుతున్న వారు, అనధికారులు బాధ్యులని చెప్పక తప్పదు విద్యార్థులలో ఏర్పడిన క్రమశిక్షణ లోపాన్ని తొలగించడానికి ఒక ప్రగతిపూర్వ మార్గాన్ని అన్వేషించడానికై విద్యార్థుల తలిదండ్రులు, రాజకీయ వాదులు ఉపాధ్యాయులు సంయుక్తంగా కృషి చేయవలసిన అవసరమున్నదని శ్రీ శ్యామ సుందరరావు తెలిపారు. ఈసమస్యను పరిష్కరించడానికి కృషి చేయకుండా దీనిబాధ్యతఅంతాఉపాధ్యాయులదేనని పేర్కొనడం అపూర్వమైన విషయమన్నారు

స్కూలు ట్యూషన్ ఫీజు హెచ్చింపు చర్య గురించి ఉపాధ్యాయుల సంఘానికి స్వంత అభిప్రాయం ఉన్నప్పటికీ విద్యార్థులు ఇప్పుడు కొనసాగిస్తున్న సమ్మెతో ఉపాధ్యాయులకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టంచేసారు

రూపనారాయణ్ నదిపై వంతెన మీదుగా రాకపోకలు ప్రారంభం

కలకత్తా, డిసెంబర్ 3

హౌరా సమీపంలోని కోలాఘాట్ వద్ద రూపనారాయణ్ నదిపై నిర్మించిన పెద్దవంతెన మీదుగా వేటి ఉదయమండి రాకపోకలు ప్రారంభమైనవి.

దేశంలో రెండో పొడవుగల ఇది రెండవ పెద్దవంతెన దీనిపొడవు 814 అడుగులు నిర్మాణవ్యయం ఒకకోటి 36 లక్షల రూపాయలు.

'ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం ఉపయోగించరాదన్న నిర్ణయమేదీ లేదు'

యు. పి. ముఖ్యమంత్రి చరణ్ సింగ్ ప్రకటన : దళ్ కనీసకార్యక్రమంలో ఈఅంశమేలేదనివివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (పి.టి.ఐ)

ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయక దళ్ రూపొందించుకున్న కనీస కార్యక్రమంలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని ఉపయోగించరాదన్న అంశం లేనేలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ నేడక్కడ చెప్పారు.

ఈవిషయానికి సంబంధించిన వాదోపవాదాలు ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం నుండి ఇద్దరు కమ్యూనిస్టు మంత్రుల రాజీనామాకు దారి తీసిన సంగతి పాఠకులకు విదితమే.

ఉద్యోగుల సంఘాల ప్రతినిధులను డిటెన్షన్లో ఉంచడానికి మంత్రివర్గ నిర్ణయాలు అంగీకారం తెలిపారనీ, ఈ విధానాన్ని సంయుక్త విధాయక దళ్ ఆమోదించినదని శ్రీ చరణ్ సింగ్ ఇక్కడ జారీ చేసిన పత్రికా ప్రకటనలో తెలియ చేసారు.

కమ్యూనిస్టుల ప్రాబల్యంలో ఉన్న కేరళ ప్రభుత్వము, పశ్చిమ బెంగాల్ మాజీ మంత్రివర్గం కూడా ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని ఉపయోగించుకున్నాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అలహాబాద్ హైకోర్టు శ్రీ పి. ఎన్ కుంజుల్ హేలియస్ కార్పస్ దరఖాస్తును కొట్టివేయడం ద్వారా ఈ చట్టాన్ని సంబంధించినంతవరకు ప్రభుత్వ విధానాన్ని ఆమోదించినదని తన అభిప్రాయానికి అనుకూలంగా ఆయన పేర్కొన్నారు

ఆరుంబావు ఎకరాలలోపు కమతాలపై పూర్తిగా శిస్తురద్దు, బంజర్లు, ప్రభుత్వ ఆధీనంలోని ఇతర బీడు భూముల పంపిణీ, పోలీసు బందోబస్తు జరుపుతున్నవి. కోర్టుల పరిశీలనలో ఉన్న ఐదు కేసులు ఉపసంహరణకుచెందిన కోర్కెలను శ్రీ చరణ్ సింగ్ తన ప్రకటనలో ప్రస్తావించి. ఈ కోర్కెలగురించి కానీ మరే కోర్కెపైకాని "కమ్యూనిస్టు మిత్రులు పదే పదే పత్రికా ప్రకటనలలో చెప్పినట్టు" అక్టోబర్ 25వ తేదీనకానీ మరో తేదీన కానీ "పెద్ద మనుషుల ఒప్పందం అనేది ఏదీజరగ లేదని మాత్రమే తమకు చెప్పదలచినట్టు" ఆ ప్రకటనలో తెలిపారు

ఇద్దరు కమ్యూనిస్టు మంత్రుల రాజీనామాలను ప్రస్తావించి, వారం రోజులు వేచి చూసిన తర్వాత మరో మార్గం లేకనే సందున, వాటిని అంగీకరించవలసిందిగా గవర్నర్ కు సలహా ఇచ్చానని, విధానంతో అలా చేసానని శ్రీ చరణ్ సింగ్ తెలిపారు.

"కమ్యూనిస్టు మిత్రులకు సమ్మతంగా ఉన్నపక్షంలో వారిని తనమంత్రివర్గంలోకి తిరిగి ఆహ్వానించడానికి కూడా వంతోపించగలనని" చెప్పారు

సంయుక్త విధాయకదళ్ ప్రభుత్వం ప్రజలకు పెద్దగా సహాయం చేయలేదనీ, ప్రజల సమస్యలను వేటినీ పరిష్కరించ లేదని మితవాద కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి అన్నట్టు తెలియచేస్తున్న ప్రకటనను ముఖ్యమంత్రి తన ప్రకటనలో ఖండించారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వానికి తీసిపోలేదని చెప్పడం మృదువుగా చెప్పడమే కాగలదని, ఈ విషయంపై భిన్నాభిప్రాయాలకు అస్కారంలేదని శ్రీ చరణ్ సింగ్ చెప్పారు.

చిత్తూరు కౌన్సిలర్ రిట్ హైకోర్టులో విచారణకు స్వీకారం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 3

గత వెలిపవ తేదీనజరుగవలసినము న్సిపల్ కౌన్సిల్ కార్యవర్గ సభ్యుల ఎన్నిక కోసం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయనందుకు ఆక్షేపణ తెలుపుతూ చిత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ బి నరసింహారావు చేసినరిట్ పిటిషను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహనరెడ్డి విచారణకు స్వీకరించారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరగడానికి ఒకరోజు ముందు మున్సిపాలిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఎన్నికలు జరుపరాదని ఆదేశిస్తూ రాష్ట్ర ఆరోగ్యశాఖనుండి మున్సిపల్ చైర్మన్ కు ఒక టెలిగ్రామ్ అందినట్టు పిటిషనర్ పిటిషన్ లో ఆరోపించారు. అదే రోజున మున్సిపాలిటీ కార్యదర్శి చైర్మన్ కు పంపిన ఒక నోట్ లో ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఎన్నికలు నిర్వహించడానికి చైర్మన్ కు మినిట్స్ బుక్ అందచేయవద్దని మున్సిపల్ పరిపాలనాశాఖ మంత్రి తనను ఫోన్ లో పిలిచి ఆదేశించినట్టు తెలియచేసారని పిటిషనర్ పేర్కొన్నారు.

మున్సిపాలిటీ సెక్రటరీ మినిట్స్ బుక్ ను చైర్మన్ కు ఇవ్వడానికి నిరాకరించడంవల్ల మున్సిపాలిటీ వ్యవహారాలు స్తంభించిపోయినట్టు పిటిషన్ లో తెలుపబడినది.

మున్సిపల్ కౌన్సిల్ లో ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉన్న ఇద్దరు శాసన సభ్యుల జోక్యంవల్ల ప్రభుత్వం పై విధంగా ఉత్తర్వులు జారీచేసినట్టు పిటిషనర్ ఆరోపించారు.

నవంబర్ 27వ తేదీన మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి జరిగిన ఎన్నికలు సక్రమమైనవి కావని ప్రకటించవలసిందని మున్సిపాలిటీ నిర్వహణ వ్యవహారాలలో ముఖ్యంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నికలలో ప్రభుత్వం జోక్యం కల్పించుకొనకుండా తర్యతీసుకొనవలసిందని పిటిషనర్ రిట్ పిటిషన్ లో కోరారు.

పిటిషనర్ పిటిషన్ లో పేర్కొన్న ప్రతివాదులలో రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాలమంత్రి కూడా ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతనకు శాకాహారం ఉత్తమం

స్వామి చిన్మయానంద ఉద్ఘాటన

బొంబాయి డిసెంబర్ 3 (పి.టి.ఐ.)

ఐదురోజులపాటు ఇక్కడ జరిగే ప్రపంచ శాకాహారుల 19వ మహాసభ తృతీయ సమావేశానికి నిన్న స్వామి చిన్మయానంద ప్రారంభోత్సవం చేశారు. ఈ సమావేశానికి 19 దేశాల నుండి 96 మంది అభ్యర్థులు హాజరైనారు.

శాకాహారానికి అలవాటు పడితే అది ఆధ్యాత్మిక విజ్ఞానానికి తోడ్పడుతుందని శ్రీచిన్మయానంద వివరించారు.

ధార్మిక కారణాలపరిగణనలో జగద్గురు శంకరాచార్య పీఠం హాజరైనారు. ఎన్నో విధాలుగా, శాకాహారవాదాన్ని బలపరుచుచూ అయన ఉపన్యసించారు.

అంతరాష్ట్రీయ శాకాహారుల సంఘం అధ్యక్షులు శ్రీ మార్క్ వి. డి. నైట్ బస్నోసెట్ తెలుగు కల్పిత మైన శాకాహారులు, అహింసాధర్మాన్ని పాటించేవారయినందున, వారిని శ్లాఘించారు

లక్నోలో యూనివర్సిటీ పోస్టాఫీస్ దగ్ధం

లక్నో, డిసెంబరు 3 (యు ఎస్ ఐ.)

అధికారభాషా చట్టం వివరణ విలువకు వ్యతిరేకంగా ఆందోళన జరుపుతున్న విద్యార్థులు నేడు యూనివర్సిటి పోస్ట్ ఆఫీసుకు నిప్పు పెట్టడంతో విద్యార్థుల ఆందోళనోద్యమం హింసాయుత రూపం ధరించినది

మంటలను అర్పడానికి ఆరు ఫైరు ఇంజన్లు గంటకు పైచిలుకు సేపాయి పోలీసులకు విద్యార్థులకు మధ్య ఘర్షణలు సాగుతూనే ఉన్నాయి

నిషేధాజ్ఞలను ఉల్లంఘించి నగరంలో ప్రవేశించడానికై విద్యార్థులు చేసిన యత్నాలను పోలీసులు విఫలం చేసారు

పోలీసులు ఇంతవరకు యూనివర్సిటి ఆవరణలోకి వెళ్ళలేదు. అనుమతికై ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తున్నది.

ఐ.ఆర్. 8 విత్తనాల ద్వారా ఎకరానికి 50 క్వింటాళ్ళ పంట

నిజామాబాదు డిసెంబర్ 3 (పి.టి.ఐ)

నిజామాబాద్ పంచాయతిసమితి తిలోని మాధవరం గ్రామంలోని ఒక రైతు ఐ ఆర్-8 రకం వారును ఉపయోగించి ఎకరానికి తీరక్షి టాళ్ళ ధాన్యం పండించారు

కొత్తరకం విత్తనాన్ని ఉపయోగించడానికి రైతులందరు అంగీకరిస్తున్నారని ఆ సమితిలో పగటున ఎకరాకు 40 బస్తాలు పండించారని జిల్లా కలెక్టర్ శ్రీ టి. ఎల్. శంకర్ తెలిపారు.

జలుబులు, ఫ్లూలు ?



2 అనాసిన్ చప్పున తగ్గిస్తుంది

జలుబులు మీకు బాలశత్రువులగిగించవచ్చు. ముక్కునుండి ఒకటే నీరుకారుతుంటుంది. తుమ్ములమీద తుమ్ములు వస్తాయి. మీ శరీరమంతా నొప్పితో నలుగుతుంటుంది. మీకు దేనిమీద ధ్యాసం నిలపలేకపోవచ్చు. వెంటనే 2 అనాసిన్ తీసుకోండి. ఎంత వేగంగా, 4-విధాలుగ అవి పని చేస్తాయో చూడండి.

1. అనాసిన్ జలుబులు, ఫ్లూలవల్ల కలుగు కష్టము నివారిస్తుంది—చప్పున
2. అనాసిన్ అలసటను తీసివేస్తుంది—చప్పున
3. అనాసిన్ ఉదాసీనతను పారదోలుతుంది—చప్పున
4. అనాసిన్ నరాలవిడుపును నడపిస్తుంది—చప్పున

ఇందుకు కారణం, వాక్రపిచ్చిన స్ట్రిక్నిన్ వలె అనాసిన్ లో ఔషధాలు కలిసి ఉన్నాయి. ఇతరత్ర వాడుకనకారులన్నా అనాసిన్ నే ప్రజలు ఎక్కువ వాడుతున్నారంటే అందులో ఆశ్చర్యపడవలసింది యేమీలేదు.

ఈసారి జలుబు చేసినవెంటనే అనాసిన్ తీసుకోండి. అనాసిన్ తలనొప్పి నుండినొప్పి ఒళ్లనొప్పులనుండి కూడా నివారణనిస్తుంది. అనాసిన్ దగ్గర ఉంచుకోండి.

అనాసిన్ కావాలని పట్టుపట్టండి.

అనాసిన్

చాలా మంచిది ఎందుకంటే

అది 4 విధాలుగా పనిచేస్తుంది



MFG. BY: GEOFFREY MANNERS & CO. LTD.

తక్కువ ఆదాయంలో పొదుపు చేయడం ఎలా !



ఉన్నట్టుండి ఓ రోజు పొదయం బంకూ నేషనల్ గ్రిండ్లేస్ బ్యాంక్ మేనేజర్ని చూడ్డానికి వచ్చేడు.

"నా పేరు బంకూ. మీ సహాయం కావాలి. మీరేనా మేనేజర్ ?" గుక్కతిప్పుకోకుండా అడిగేడు.

"అవును. నేనే" అన్నాడు తెల్లబోతూ. "దయచేసి కూర్చోండి. నావల్ల మీకేం సహాయం కావాలి."

బంకూ మేనేజర్ దగ్గరగా జరిగి "నా దగ్గర కొద్దిగా డబ్బుంది. బ్యాంలో దాచుకోవాలనివుంది" కానీ ఓ చిన్న సందేహం. మీరు పెద్దవాళ్లు. మాలాంటి వాళ్లను లెక్కచేస్తారా?" మెల్లిగా అన్నాడు

"ఎంతమాత్రం అలా అనుకోకండి" ఆశ్చర్యపోతూ అన్నాడు మేనేజర్ "5/- రూ. బంకూ చాలు మా బ్యాంక్ లో అకౌంటు ప్రారంభించుకోడానికి-మాకు పేదా గొప్ప అనే భేదంలేదు. మీ అందరికీ సేవచేస్తున్నందుకు మేమెంతో గర్విస్తున్నాము"

"అవ్వా అలాగా అయితే ఇంటికి వెళ్లి డబ్బు తీసుకువస్తా" పుషారుగా అన్నాడు బంకూ.

యస్జీ అంటారు
"మాకు పేద గొప్ప
భేదం లేదు.
అందరికి
సేవచేయడమే
మా ఆదర్శం"

నేషనల్
అండ్
గ్రిండ్లేస్
బ్యాంక్ లిమిటెడ్

యునైటెడ్ కింగ్డమ్ లో ఇన్కార్పొరేట్ చేయబడినవి ఆ సభ్యుల బాధ్యత పరిమితం

తరతమ భేదంలేని బ్యాంక్

NGB-100 A TEL

"విద్యార్థుల సమ్మెలో టీచర్ల ప్రమేయం లేదు"

ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 3 (పి.టి.ఐ)

స్కూలు ట్యూషన్ ఫీజు హెచ్చింపు చర్యను వ్యతిరేకిస్తూ సమ్మె చేస్తున్న విద్యార్థులలో క్రమశిక్షణలో పెంచడానికి ఉపాధ్యాయులు బాధ్యులై నట్టువచ్చిన వాదుపట్ల ఆక్షేపణ తెలుపుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ పి. శ్యామసుందరరావు ఒక ప్రకటన చేసారు

ఈ బాధ్యతను ఉపాధ్యాయులపై వేయడానికి ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరమన్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ లోపించడానికి సమాజంలోని వ్యక్తులు, రాజకీయవాయకులుగా చలామణి అవుతున్న వారు, అనధికారులు బాధ్యులని చెప్పక తప్పదు విద్యార్థులలో ఏర్పడిన క్రమశిక్షణ లోపాన్ని తొలగించడానికి ఒక ప్రగతిపూర్వ మార్గాన్ని అన్వేషించడానికై విద్యార్థుల తలిదండ్రులు, రాజకీయ వాదులు ఉపాధ్యాయులు సంయుక్తంగా కృషి చేయవలసిన అవసరమున్నదని శ్రీ శ్యామ సుందరరావు తెలిపారు. ఈసమస్యను పరిష్కరించడానికి కృషి చేయకుండా దీనిబాధ్యతఅంతాఉపాధ్యాయులదేనని పేర్కొనడం అపూర్వమైన విషయమన్నారు

స్కూలు ట్యూషన్ ఫీజు హెచ్చింపు చర్య గురించి ఉపాధ్యాయుల సంఘానికి స్వంత అభిప్రాయం ఉన్నప్పటికీ విద్యార్థులు ఇప్పుడు కొనసాగిస్తున్న సమ్మెతో ఉపాధ్యాయులకు ఎలాంటి సంబంధం లేదనీ ఆయన స్పష్టంచేసారు

రూపనారాయణ్ నదిపై వంతెన మీదుగా రాకపోకలు ప్రారంభం

కలకత్తా, డిసెంబర్ 3

హౌరా సమీపంలోని కోలాఘాట్ వద్ద రూపనారాయణ్ నదిపై నిర్మించిన పెద్దవంతెన మీదుగా వేటి ఉదయమండి రాకపోకలు ప్రారంభమైనవి.

దేశంలో రెండో పొడవుగల ఇది రెండవ పెద్దవంతెన దీనిపొడవు 814 అడుగులు నిర్మాణవ్యయం ఒకకోటి 36 లక్షల రూపాయలు.

స్టెర్లింగ్ మారకం విలువ తగ్గింపు ఫలితంగా ఫ్రాన్స్ కు 33 కోట్ల డాలర్ల లాభం

పారిస్, డిసెంబర్ 3 (యు.పి.ఐ)

పౌండు మారకపు విలువ పడిపోవడంతో డాలర్ విలువపై కూడా నమ్మకం తగ్గి గతవారం బంగారం ముమ్మరంగా అమ్ముడుపోవడంవల్ల విదేశ మారకద్రవ్యరూపంలో ఫ్రాన్సుకు 88 కోట్ల 40 లక్షల డాలర్లు లభించాయి.

పెట్టుబడిదారులు ఫ్రాంకులపై విపరీతంగా మొగ్గు చూపడంతో ఫ్రెంచి బ్యాంకులోని బంగారం, విదేశమారక ద్రవ్య నిల్వలు గణనీయంగా పెరిగాయి అంటే 60 కోట్ల డాలర్లకు పైగా ఆ నిల్వల విలువ పెరిగిందని ఆర్థిక మంత్రిత్వశాఖ తెలిపింది.

ఆకస్మాత్తుగా ఇంత విపరీతంగా ధనం లభించడంతో దాని నేమిచేయాలో ప్రభుత్వానికి తోచకుండా ఉన్నదని ద్రవ్య వ్యవహారాల పరిశీలకులు వ్యాఖ్యానించారు. ఆ నిల్వలు ఇంకా వృద్ధిపొందుతాయి అంటే ద్రవ్యనిధులకు సంబంధించినంతవరకూ అమెరికాతో ఫ్రాన్స్ పోటీ చేస్తున్న స్థితేనని వారు అన్నారు.

క్రాంతిదళ్ నుండి కబీర్ బహిష్కరణ

తిరుచిరాపల్లి, డిసెంబర్ 3

భారతీయ క్రాంతిదళ్ నుండి తనను బహిష్కరించడం వల్ల ఆశ్చర్యమేమీ కలుగలేదని పశ్చిమ బెంగాల్ ఐక్య సంఘటన మంత్రివర్గపతనానికి ప్రధాన కారకుడైన శ్రీ హుమాయూన్ కబీర్ నిన్న ఇక్కడ చెప్పారు.

పశ్చిమ బెంగాల్ లో అజయ్ ముఖర్జీ మంత్రివర్గాన్ని కొనసాగనివ్వలసినదిగా తనకు సలహా చెప్పడానికి ఇండోర్ లోనూ లక్నోలోనూ కూడా క్రాంతిదళ్ అధ్యక్షుడు శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా ఎంతో యత్నించినట్టు శ్రీ కబీర్ నిన్న జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు. కాబట్టి బిహార్ ముఖ్యమంత్రికూడా అయిన శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా కాంగ్రెస్ మద్దతునను బహిష్కరించడం వల్ల ఆశ్చర్యం కలగలేదని అయన తెప్పారు

పశ్చిమ బెంగాల్ లో ఐక్య సంఘటన మంత్రివర్గాన్ని కూలదోయడం వల్ల బీహార్ తో తమ మంత్రివర్గానికికూడా ప్రమాదం ఏర్పడుతుందని శ్రీ సిన్హా చెప్పినట్టు కబీర్ పేర్కొన్నారు. ఆ మంత్రివర్గపు తొక్కి పోట్టు శేయమన్న ఇంటే దేశ శేయమన్న ప్రధానమనిశాను సిన్హాకు చెప్పానని కూడా కబీర్ ప్రకటనలో పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్ ఐక్య సంఘటన మంత్రివర్గాన్ని కూలదోయడంలో కాంగ్రెస్ లో నిర్వహించిన పాత్రమనిశ్రీ కబీర్ ను పార్టీనుండి బహిష్కరించినట్లు మరి శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా హజారీబాగ్ నుండి ఒక ప్రకటన చేసారు

పశ్చిమ బెంగాల్ లో అజయ్ ముఖర్జీ మంత్రివర్గాన్ని కొనసాగనివ్వలసినదిగా తనకు సలహా చెప్పడానికి ఇండోర్ లో లక్నోలోనూ కూడా క్రాంతిదళ్ అధ్యక్షుడు శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా ఎంతో యత్నించినట్టు శ్రీ కబీర్ నిన్న జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు. కాబట్టి బిహార్ ముఖ్యమంత్రికూడా అయిన శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా కాంగ్రెస్ మద్దతునను బహిష్కరించడం వల్ల ఆశ్చర్యమేమీ కలుగలేదని పశ్చిమ బెంగాల్ ఐక్య సంఘటన మంత్రివర్గపతనానికి ప్రధాన కారకుడైన శ్రీ హుమాయూన్ కబీర్ నిన్న ఇక్కడ చెప్పారు.

పశ్చిమ బెంగాల్ లో అజయ్ ముఖర్జీ మంత్రివర్గాన్ని కొనసాగనివ్వలసినదిగా తనకు సలహా చెప్పడానికి ఇండోర్ లో లక్నోలోనూ కూడా క్రాంతిదళ్ అధ్యక్షుడు శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా ఎంతో యత్నించినట్టు శ్రీ కబీర్ నిన్న జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు. కాబట్టి బిహార్ ముఖ్యమంత్రికూడా అయిన శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా కాంగ్రెస్ మద్దతునను బహిష్కరించడం వల్ల ఆశ్చర్యమేమీ కలుగలేదని పశ్చిమ బెంగాల్ ఐక్య సంఘటన మంత్రివర్గపతనానికి ప్రధాన కారకుడైన శ్రీ హుమాయూన్ కబీర్ నిన్న ఇక్కడ చెప్పారు.

'గోవధ నిషేధం కోసం రాజ్యాంగ సవరణ వాంఛనీయం కాదు'

గజేంద్రగడ్కర్ ప్రకటన

న్యూఢిల్లీ డిసెంబర్ 3 యు ఎస్. ఐ.

సత విశ్వాసాలు కారణంగా గోవధ సంపూర్ణ నిషేధానికై రాజ్యాంగాన్ని సవరించకూడదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి గజేంద్ర గడ్కర్ అన్నారు

శ్రీ గజేంద్రగడ్కర్ నిన్న ఇక్కడ మధ్యప్రదేశ్ విశ్వాసాల నిరోధ మహాసభను ప్రారంభిస్తూ పై విధంగా అన్నారు.

మతసామరస్య ప్రోత్సాహక మండలి పాంప్రదాయ నిరోధక సమితి. సంయుక్తంగా ఈ మహాసభను నిర్వాటు చేసినవి

ఒక వేళ రాజ్యాంగాన్ని సవరించాల్సి వస్తే ఆర్థిక సంబంధమైన విషయాలు కారణంగానే రాజ్యాంగాన్ని సవరించాలి గాని సతసంబంధమైన విషయాల జోలాన్ని అనుమతించరాదని శ్రీ గజేంద్రగడ్కర్ అన్నారు.

ఈవిషయంలో మహాత్మాగాంధీ అభిప్రాయాన్ని ఆయన ఉదహరించారు. గోవులను హిందువులు పవిత్రమైనవని మాత్రం హిందూమత నిషేధించిదనీ ప్రపంచ ప్రజలదరూ గోవులనుపరించరాదని హిందూమతం నిషేధించలేదని గాంధీజీఅన్నారనీ, శ్రీ గజేంద్రగడ్కర్ ఉటంకించారు.

బయటివారు ఎవరో నిషేధాన్ని అమలు జరపాలని కాదనీ హిందువులు తమంతటతాముగా ఈ నిషేధాన్ని పాటించాలని గాంధీజీ వివరించారు.

"భారతదేశం ఒక హిందువులకు మాత్రమే మాతృదేశమని నిర్ధారించరాదు ఇతర మతాలు జాతుల వారు కూడా ఈదేశంలో నివసిస్తున్నారు. వారికి కూడా అది మాతృదేశమనే విషయం విస్మరించరాదు" అని గాంధీజీ చెప్పిన విషయాన్ని గజేంద్ర గడ్కర్ ఈ సందర్భంలో ఉదహరించారు.

నేడే చూడండి!

శేఖా అండ్ మురళి ఆర్ట్ పిక్చర్స్

దేవత

ఎన్. టి. రామారావు, పద్మిని
నాగయ్య, పద్మనాభం

అప్సర-లాల్ దర్వాజ
హైదరాబాద్

రోజూ 2-30, 6-00, 9-30గం.

13వ సంయుక్త వారం

మధురమైన సంగీతం. మహత్తర
సన్నివేశాలుగల పంచరంగుల చిత్రం

రామ్ ఔర్ శ్యామ్

దిలీప్ కుమార్ ద్విపాత్రాభినయం
వహీదా రెహమాన్, ముంతాజ్ ప్రాణ్

జమరుద్ అజంతా
హైద్రాబాద్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: అసలు ఆట ప్రారంభం
2-30, 6-00, 9-30

కాంపి మెంటరీలు పూర్తిగా చెల్లవు

4వ వారం 2వ వారం

అప్సర ప్రకాశ్ నాజ్
బోరబండ బాబ్ గుల్బర్గా పర్భణి
మరియు; శారద-బాంబేడ్

—విజయ రిలీజ్

108వ సంయుక్త రోజు

దీపక్-హైదరాబాద్
అంజలి-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 1.45.5-45 9.30

సూచన: అంజలి (సికింద్రాబాద్) లో
3 రోజులు మాత్రమే.

-ఉషా రిలీజ్

విజయవంతమైన 6వ
సంయుక్త వారం

దిల్ షాద్ అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు:
2.30 6.00, 9.30

మరియు లక్ష్మి నరంగల్

—ఉషా రిలీజ్

Printed by K. R. Pattabhiram, B. A., for the Proprietors of the Deccan Chronicle Press, 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry.

భారతదేశ వస్తువులపై దిగుమతి సుంకంలో ప్రత్యేక సౌకర్యాలు

జెనీవా చర్చల ఫలితాలపై వాణిజ్య శాఖ కార్యదర్శి లాల్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (పి.టి.ఐ)

భారతదేశంమండి పరస్పరా చేసుకునే కొన్ని రకాల సరుకులపై దిగుమతి సుంకం తగ్గించడానికి జపాన్, స్విట్జర్లాండ్, హాలండ్, స్వీడన్, డెన్మార్క్ మొదలైన దేశాలు ఇటీవల జెనీవాలో జరిగిన వాణిజ్య-రవాణా విషయాల సంస్థ సమావేశంలో అంగీకరించాయి.

పైన పేర్కొన్న దేశాలు దిగుమతి సుంకం తగ్గించుము 1968వ సంవత్సరం ప్రారంభంమండి అమలులోకి కొనిరాగలవని భావిస్తున్నారు.

రవాణా భాగాల తగ్గింపు విషయమై జెనీవాలో జరిగిన కెన్నెడీ రౌండ్ చర్చలలో, అమెరికా, ఉక్కుమండలం ఉత్పత్తులలో అనేక రకాల వస్తువులపై దిగుమతి సుంకం రద్దు చేయడానికి అంగీకరించినది. ఈ నిర్ణయం కూడా వచ్చే సంవత్సరం మొదటి నుండి అమలులోకి వస్తుంది.

హాలండ్, స్వీడన్ డెన్మార్క్ మొదలైన దేశాలు కల్పించిన రాయితీల ఫలితంగా జనుము ఉత్పత్తులు, తోళ్ళు, చర్మాలు, తేయాకు కాఫీ సరికొన్ని రకాల వస్తువులకు దిగుమతిసుంకం నుండి మినహాయింపు లభిస్తుంది.

వాణిజ్య మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ నేడు సమావేశ ప్రతినిధులు సమావేశంలో పై విధంగా చెప్పారు.

మనదేశంలో ఎగుమతిదారులు ఈ సౌకర్యాలను సరిగా వినియోగించుకొన్నట్లయితే పైన పేర్కొన్న దేశాలకు ఎగుమతులు పెరిగాయి, విదేశ మారకాన్ని ఎక్కువగా ఆర్జించవచ్చునని శ్రీ లాల్ చెప్పారు.

వాణిజ్య, రవాణా భాగాల విషయాలపై జెనీవా సమావేశానికి శ్రీ లాల్ అధ్యక్షత వహించారు.

కెన్నెడీ రౌండ్ చర్చలలో అనంపూర్తిగా వదలని అంశాలపై కచ్చితమైన నిర్ణయాలు గైకొనడానికి పంపన్న దేశాలు సమ్మతించక పోయినా, వర్ధమాన దేశాల వాణిజ్యం అభివృద్ధి చెందడానికి దోహదకరమైన చర్యలను తప్పక గైకొనవలసిన అగత్యాన్ని వాళ్ళు గుర్తించారని శ్రీ లాల్ చెప్పారు. ఈ ఆశయ సాధనకు, ద్విపాక్షిక చర్చలు, కమిటీనియామకం మొదలైన చర్యలు గైకొంటారని చెప్పారు.

వాణిజ్య-రవాణా భాగాల విషయాల పట్ల వాణిజ్య అభివృద్ధి విషయాల సమితి సంఘం భవిష్యత్తులో నిర్వహించవలసిన పాత్ర గురించి మాట్లాడుతూ, వాణిజ్య-రవాణా భాగాల విషయాలు గత ఇరవై సంవత్సరాలలో అనేక సత్ఫలితాలు సాధించినదని ప్రపంచ వాణిజ్యం పెంపొందడానికి అవి చాలా తోడ్పడ్డాయని శ్రీ లాల్ చెప్పారు.

వాణిజ్యం పెరుగుదలవల్ల అభివృద్ధి చెందిన దేశాలు ప్రధానంగా ప్రయోజనాలు పొందినప్పటికీ వర్ధమాన దేశాలకు కూడా కొంతవరకు ప్రయోజనం కలిగినదని చెప్పారు.

ప్రపంచ వాణిజ్యం అభివృద్ధి విషయాల సమితి సంఘం విధానాలను స్థూలంగా రూపొందించి, సమావేశాలలో గైకొన్న నిర్ణయాలకు చట్టబద్ధమైన రూపం కల్పిస్తుందని ఆయన వివరించారు.

యు. పి. అధికారపక్షం నుండి ఇద్దరు శాసన సభ్యుల రాజీనామా

వారణాసి, డిసెంబర్ 3 (పిటిఐ)

యు. పి. లో అధికార పక్షమైన సంయుక్త విధాయక్ దళ్ నుండి వైదొలగాలని సంయుక్త సోషలిస్టు పార్టీకి చెందిన ఇద్దరు శాసనసభ్యులు భృగునాథ్ చౌదరి, రామ్ నిర్మల్ యిచుకున్నారు

ఇంగ్లీషును అధికారభాషగా కొనసాగించడానికి బిల్లుగా అధికారభాషా బిలును ప్రవేశపెట్టడంపట్ల నిరసనగా శాంతియుతంగా ఆందోళన సాగిస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి, బాష్పవాయి ప్రయోగం జాల్పులపట్ల నిరసనగా తాము ఈ చర్య గైకొంటున్నట్టు ఈ శాసనసభ్యులు తమ ప్రకటనలో తెలియజేశారు.

సంయుక్త విధాయకదళ్ నుండి వైదొలగాలని యస్. యస్. పి. శాసన సభ్యులందరికి ఈ సభ్యులు విజ్ఞప్తి చేసారు.

ఈదమననీతికి బాధ్యత అంతా ముఖ్యమంత్రి చరణసింగ్ దేనని వారు అన్నారు.

ముఖ్యమంత్రి చరణ్ సింగ్, మంత్రి వర్గంలో ఎస్. ఎస్. పి. కి చెందిన మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని వారు కోరారు.

అధికారభాషా నవరణబిలును గట్టిగా ఎదుర్కొనవలెనని, ఈ ఇరువురు శాసన సభ్యులు, ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

సిమెంట్ పరిశ్రమలో దళారీ సంస్థల రద్దుకు యోచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (యు.పి.ఐస్)

సిమెంట్ కేటాయింపు సమన్వయ సాధన వ్యవస్థను (సి.ఎ.సి.ఎస్) సిమెంట్ ఉత్పత్తి సరఫరా రంగంలో మధ్యవర్తి కార్యక్రమాన్ని నిర్వహించే కొన్ని సంస్థల్ని రద్దుచేయించే విషయమై కేంద్ర మంత్రివర్గానికి చెందిన పారిశ్రామికాభివృద్ధి కంపెనీలో శాఖలు త్వరగా యోచిస్తున్నాయి ఈ సంస్థలు, సిమెంట్ ను ఉత్పత్తి చేసే చిన్న చిన్న కర్మాగారాల యోగక్షేమాలను లెక్కచేయక పెద పెద్ద కర్మాగారాలకు అధికంగా తోడ్పడుతున్నాయనే ఆరోపణలకు గురి కావటం వలన, పెద్ద పెద్ద మొత్తాన్ని విరాళాలుగా ఇచ్చి తెరవెనుక నుండి రాజకీయ రంగాన్ని తమకు అనుకూలంగా త్రిప్పుతోవటానికి ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలకు లోనయినందువలన ప్రభుత్వం ఈ సంస్థల రద్దుతో సిమెంట్ ఉత్పత్తిరంగంలో, చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరూ పోటీకి నిలబడగల అవకాశం చిక్కుతుంది

1968 జూలై, ఆగస్టునెలలకు దేశంలోని సిమెంట్ ఉత్పత్తిలో 2మిలియన్ టన్నుల మిగులు ఏర్పడుతుందని దీని కారణంగా ధరలు విరిగి పడిపోవటం జరుగుతుందని ప్రభుత్వం భావిస్తున్నది.

న్యూయార్క్ ఆర్చిబిషప్ కార్డినల్ స్పెల్ మాన్ కాలధర్మం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (రాయిటర్)

ఫ్రాన్సిస్ కార్డినల్ స్పెల్ మాన్ నిన్న ఇక్కడ ఆసుపత్రిలో హఠాత్తుగా మరణించారు.

ఆయన వయసు 78 సంవత్సరాలు

వైద్యపరీక్షకని నిన్న ఉదయం ఆయన ఆసుపత్రిలో చేరారు.

1939లో తన మిత్రుడు యూజినీ పాసెల్లీపోప్ అయినప్పుడు కార్డినల్ స్పెల్ మాన్ న్యూయార్క్ ఆర్చిబిషప్ గా నియమితులైనారు.

75 సంవత్సరాలకు వయసు పైబడిన కార్డినల్స్ రాజీనామా చేయాలన్న వాటికన్ ఆదేశాన్ని పురస్కరించుకొని గత సంవత్సరం కార్డినల్ స్పెల్ మాన్ రాజీనామా సమర్పించగా, పోప్ పాల్ దానిని నిరాకరించారు.

మీ అత్యధిక సౌకర్యానికి
మా నిజామాబాద్ (ఆ.ప్ర) బ్రాంచిని
గంజ్ వద్దకు
7-9-877, 878, 879, కుమారగల్లి
నిజామాబాద్ (ఆ.ప్ర) కు
27-11-67 సోమవారం
నుండి మార్చాము

కెనరా బ్యాంక్ లిమిటెడ్
(స్థాపితం: 1906)

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: బెంగుళూరు
రిజిష్టర్డ్ ఆఫీసు: మంగళూరు

16 సంవత్సరాలకు పైగా ప్రజాసేవ చేయుచున్నాము

బెంగాల్ అసెంబ్లీ అధికారాలు బదలీ చేయించే యత్నం

లోక్ సభలో తీర్మాన ప్రతిపాదనకు కాంగ్రెస్ సభ్యుల యోచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (యు.ఎన్.ఐ)

రాజ్యాంగంలోని 356వ ఆర్టికల్ ప్రకారం పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి కొంతకాలంపాటు అధికారాలు లేకుండా చేసే నిమిత్తం లోక్ సభలో తీర్మానం ప్రవేశపెట్టడానికి న్యాయశాఖ మాజీ హోంమంత్రి శ్రీ ఆర్. యం. హజార్నవీస్ తదితర సీనియర్ కాంగ్రెస్ సభ్యులు యత్నిస్తున్నారు.

ప్రస్తుత స్పీకరును తొలగించే విషయాన్ని పరిశీలించడానికి వారు ఆ తీర్మానం ప్రవేశపెట్టితలచి శాసనసభ అధికారాలను పార్లమెంటుకు లేదా పార్లమెంటుమండి అధికారం పొందిన వారికి దఖలుపరుస్తూ రాజ్యాంగంలోని 356వ ఆర్టికల్ ప్రకారం ప్రకటన చేయవలసినదిగా రాష్ట్రపతిని కోరే తీర్మానాన్ని సోమవారంనాడు లోక్ సభలో ప్రవేశపెట్టవచ్చు.

పాలనాధికారాలను రాష్ట్రపతి స్వీకరించకుండా శాసనసభాధికారాలను పార్లమెంటుకు అప్పగించేట్టుగా 356వ ఆర్టికల్ లోని కొన్ని క్లాజులను మాత్రమే వర్తింపచేసే అవకాశం స్పష్టంగాలేదని మరి కొంతమంది పార్లమెంటు సభ్యులు అభిప్రాయ పడుతున్నారు.

గవర్నర్ నివేదికపై రాష్ట్రపతి ప్రభుత్వాధికారాలన్నిటిని లేదా కొన్నిటిని రాష్ట్రపతి స్వీకరించవచ్చునని 356 (1) (ఎ) క్లాజులో ఉండగా, శాసనసభాధికారాలను పార్లమెంటుకి లేదా దాని అనుమతిపొందినవారికి అప్పగిస్తూ రాష్ట్రపతి ప్రకటన చేయవచ్చని (బి) క్లాజులో ఉన్నది.

ఆ రెంటిలో ఒకదానిని మాత్రమే వర్తింపచేయవచ్చా అనేది స్పష్టంగా లేదని కొంతమంది అభిప్రాయపడుతున్నారు.

భాషాచట్టం సవరణ బిల్లును వ్యతిరేకించాలని దీనదయాళ్ ఉపాధ్యాయ విజ్ఞప్తి

భోపాల్, డిసెంబర్ 3 (యు.ఎన్.ఐ)

భాషా చట్టానికి వ్యతిరేకంగా ఆందోళన జరపాలని కోరుతూ, భారతీయ జనసంఘ్ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నేడొక ప్రకటన చేశారు.

తీవ్రవాదులు, ఇంగ్లీషు ఉన్మాదుల కోర్కెలు తీర్చడానికే ఈబిలును ప్రవేశపెట్టారని, ఒక వేళ ఈ చట్టాన్ని ఆమోదించినట్లయితే మళ్ళీ భారతీయ భాషలన్నీ జాతీయభాషలు కాగలవని. ప్రభుత్వ ఉద్యోగ లో ఇంగ్లీషు వచ్చిన వారికే అవకాశాలు ఉండగలవని శ్రీ ఉపాధ్యాయ హెచ్చరించారు.

ఈ చట్టం అభివృద్ధి నిరోధక చర్య అవుతుందని, హింస పెరుగుతాయని తగ్గిస్తుందని ఆయన అన్నారు. ఇంగ్లీషును కొనసాగించినట్లయితే రాష్ట్రభాషలు దెబ్బతినటాయని కాబట్టి వారి భాషల అభివృద్ధి కొరకు బిల్లును వ్యతిరేకిస్తూ ఆందోళనలు జరపాలని ఆయన అన్నారు

విద్యా ప్రచారానికై ఆరు ఉపగ్రహ ప్రసార కేంద్రాలు

1971లోగా నెలకొల్పనున్నట్టు టెలివిజన్ సలహాదారు వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (యు.ఎన్.ఐ.)

విద్యా కార్యక్రమాల అభివృద్ధి కార్యక్రమాల ప్రచారానికై 1971 లోగా మనదేశ లో ఆరు ముఖ్యమైన పట్టణాలలో ఉపగ్రహ ప్రసార కేంద్రాలు నెలకొల్పనున్నట్టు ఐక్యరాజ్యసమితి విద్యా వైజ్ఞానిక వ్యవహారాల సంఘం సలహాదారు శ్రీ నాగపురం గంగాధర నేడు ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

ఇజ్రాయిల్ కు వ్యతిరేకంగా అరబ్ దేశాలను సంఘటితం చేయడానికి కైరో యత్నం

కైరో, డిసెంబర్ 3 (పి.టి.ఐ)

ఇజ్రాయిల్ కు వ్యతిరేకంగా అరబ్ దేశాలన్నిటిని సంఘటిత పరచడానికి అరబ్ రిపబ్లిక్, తదితర దేశాల మధ్య సమావేశాలు సమ్మరంగా సాగుతున్నాయి.

అరబ్ దేశాల శిఖరాగ్ర సమావేశంలో అన్ని అరబ్ దేశాలు పాల్గొనేటట్టు చేయడానికి అరబ్ రిపబ్లిక్ తీవ్ర కృషి చేస్తున్నది.

సమితిద్వారా రాజకీయ పరిష్కారం సాధ్యంకాకపోతే, ఇజ్రాయిల్ ను దిగ్బంధనం కోల్పోయిన భూభాగాలను తిరిగి ఆక్రమించుకోవడానికి గాను అరబ్ దేశాలన్నీ సైనికంగా సన్నద్ధం కావాలనీ, అరబ్ దేశాలన్నీ సైనిక బలాన్ని పెంపొందించుకోవడానికి తీవ్రతర కార్యక్రమాలను అమలుజరపాలని అరబ్ రిపబ్లిక్ అభిలషిస్తున్నది.

ఈ పథకాన్ని అరబ్ రిపబ్లిక్ శిఖరాగ్ర సమావేశంలో వివరించి వివిధ దేశాల మద్దతుకోసం ప్రయత్నించడం సంభవం.

బహుశా డిసెంబర్ 16న జరగనున్న ఈసమావేశానికి అరబ్ రిపబ్లిక్ అంతగా ప్రయత్నించినా సిరియా హాజరు కాకపోవచ్చు.

అల్జీరియా ప్రతినిధిగా మాజీమంత్రి అబ్దుల్ అజీజ్ బౌతేఫ్లైకా హాజరు కావచ్చు.

చైనానౌకపై అమెరికా విమానాల దాడి

టోక్యో, డిసెంబర్ 3 (ఎపి)

ఉత్తరవియత్నామ్ లోని హాంగ్ గాయ్ రేవులో ఉన్న తమర వాణాన్ నౌకపై గతనెల 25వతేదీన అమెరికాని మానాలు బాంబులు వేసినట్టు నవచైనా వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

ఆదాడివల్ల నౌకాసిబ్బందిలో ఎనిమిదిమంది గాయపడ్డారనీ నౌక కొంత దెబ్బతిన్నదనీ పేర్కొంటూ పెకింగ్ తీవ్ర ఆక్షేపణ తెలిపారు.

వారణాసి కాల్పులపై దర్యాప్తునకు ఆదేశం

వారణాసి డిసెంబర్ 3 (పిటిఐ)

గతనెల 29వ తేదీన విద్యార్థులపై ఇక్కడ జరిగిన పోలీసు కాల్పుల సంఘటనపై మేజస్ట్రేట్ దర్యాప్తునకు వారణాసిజిల్లా మేజస్ట్రేట్ ఆదేశించారు.

భాషా సమస్యపై జనసంఘ నాయకులకు ఎన్.సి. చటర్జీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (యు.ఎన్.ఐ)

ప్రస్తుతం పార్లమెంటు పరిశీలనలో ఉన్న అధికారభాషా బిలుకు అవరోధం కల్పించేవిధంగా ప్రజలలో ఉద్రేకాన్ని రేకెత్తించవద్దని, జనసంఘ నాయకులను కోరుతూ, పార్లమెంటు సభ్యులు శ్రీ ఎన్. సి. చటర్జీ విజ్ఞప్తి చేశారు.

హిందీయేతర రాష్ట్రాలు ఇండియా నుండి విడిపోకుండా చూడటానికై, ఇంగ్లీషు అనుసంధాన భాషగా ఉండటానికి అంగీకరించాలని శ్రీ లాల్ బహదూర్ కు, శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లు ప్రజాభిప్రాయాన్నే వ్యక్తపరుస్తుందని శ్రీ చటర్జీ అన్నారు.

బద్రీవిశాల్ పిట్టీ ప్రభృతులపై "బంద్" కేసు కొట్టివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ డిసెంబర్ 3

నవంబరు 2వ ఆంధ్రప్రదేశ్ "బంద్" సందర్భంగా ప్రజలను ఉద్రేకపరుస్తూ ఉపన్యాసాలు చేశారని శాసన సభ్యులు సలాహుద్దీన్, బద్రీవిశాల్, నిజాముద్దీన్, కౌన్సిలర్లు సాంబమూర్తి పద్మనాభన్ పై పోలీసులు చేసిన నేరారోపణను ఎనిమిదవ నగర మెజిస్ట్రేటు శ్రీ జె. వేణుగోపాలరావు కొట్టివేస్తూ ప్రాసిక్యూషన్ కథనం లోపభూయిష్టంగా ఉన్నదని తీర్పులో పేర్కొన్నారు. చార్మినార్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఎస్.ఎన్. మూర్తి ప్రాసిక్యూషన్ కాబట్టి చేశారు.

మహారాష్ట్ర సమితి వైఖరిపై గోరే నిశిత విమర్శ

పూనా, డిసెంబరు 3 (పి.టి.ఐ)

దేశ ప్రయోజనాలను విస్మరించి మైసూర్-మహారాష్ట్ర సరిహద్దు సమస్యపై ఆందోళనా పూరిత వైఖరిని అవలంబించడాన్ని ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్.ఎ. గోరే, శ్రీ నాథ్ పాయ్ (ఎం.పి) నేడు ఖండించారు

పి.ఎస్.పి పూనా నగరశాఖ వార్షిక సమావేశాలను ప్రారంభిస్తూ శ్రీ గోరే యీ విధంగా అన్నారు. శ్రీ నాథ్ పాయ్ అధ్యక్షతవహించారు.

మహాజన్ నివేదికవల్ల మహారాష్ట్రకు అన్యాయం జరిగి ఉన్నప్పటికీ జాతీయ ప్రయోజనాలకు ప్రథమ స్థానం ఇవ్వాలని గోరే అన్నారు. మహారాష్ట్రలో కూడా అరాచక పరిస్థితులు సృష్టించడానికి యత్నిస్తే దానికి బెంగాల్ గతే పడుతుందని ఆయన హెచ్చరించారు.

మొగలీ చక్రవర్తులపై శివాజీ తిరగబడినట్టు కేంద్రప్రభుత్వంపై ఎదురు తిరగమని ప్రజలకు ఉద్బోధించే వారిని ఆయన గట్టిగా ఖండించారు.

రాజేంద్రప్రసాద్ 83వ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (పి.టి.ఐ)

భారతరిపబ్లిక్ ప్రథమఅధ్యక్షుడు స్వర్గీయ రాజేంద్రప్రసాద్ 83వ జన్మదినోత్సవాన్ని నేడు "కిసాన్ దివస్"గా జరిపారు.

వివిధ సభలలో ప్రసంగించిన ప్రధాని అర్థికమంత్రి (శ్రీ) మొరార్జీ, కేంద్ర మంత్రులు (శ్రీ)యుతులు జగజీవన్ రామ్ రామ్ సుభాగ్ సింగ్, సత్యనారాయణ సిన్హా, ప్రభృతులు స్వర్గీయరాజేంద్ర బాబు స్మృతికి జోహారులర్పించారు.

ఈనెల 15న వైద్యశాఖ బ్బంది సమ్మె

హైదరాబాద్, డిసెంబర్ 3 (యు.ఎన్.ఎస్)

ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కారం సమస్యపై తమ పట్ల వైద్యసిబ్బంది కోర్కెల పరిష్కారంలో ఆలస్యం జరుగుతున్నందుకు నిరసనగా డిసెంబర్ 15వ తేదీన సమ్మె జరపడానికి నిశ్చయించారు.

వైద్య, ఆరోగ్య శాఖల డైరెక్టరేట్ ఎదుట డిసెంబర్ 7వ తేదీన వైద్య సిబ్బంది ప్రదర్శనలు జరుపుతారు పోలీసు కమిషనర్ జారీ చేసిన నిషేధాజ్ఞలను ఖండిస్తూ ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించి తెలంగాణా విద్యార్థుల కోర్కెలను ప్రభుత్వం పరిశీలించి ఎక్కువచేసిన జీతాన్ని రద్దు చేయవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

16 వ సంయుక్తవారం
ఎర్రల్ కంబైన్స్
అగ్నిదొర
దర్శకత్వం: బి. వి. శ్రీనివాస్
శాంతారావు, సరిత, విజయలలిత రాజశ్రీ
సుభాష్-ముషీరాబాద్ అమర్-చిల్కలగూడ
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
పూర్తారిలీజ్

11 వ సంయుక్త వారం:
నేడే చూడండి

ప్రభాత్-హైద్రాబాద్ చిత్రాంజలి-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
నవీన్ థియేటర్-వరంగల్ శ్రీనివాసమహల్-ఖమ్మంమెట్

నేడే చూడండి! నేడే చూడండి!!
ప్రతి జీవితాన్ని చిరస్మరణీయమైన శాంతిఖండంగా సజీవంచావించే
సోదర సోదరీ అనుబంధ ప్రబంధ కథా గీతిక
సుధామణి ఆర్ట్ పిక్చర్స్
ఆడపడుచు

కథ: ఎల్. వి. ప్రసాద్ సంభాషణలు: కె. ప్రత్యగాత్మ సంగీతం: టి. చలపతిరావు
నిర్మాత, దర్శకుడు: కె. హేమాంబరధరరావు
ఎన్. టి. రామారావు, రేలంగి, పద్మనాభం శోభన్ బాబు
చదలవాడ, గీతాంజలి, రాధాకుమారి
అతిథినటులు: కృష్ణకుమారి, హరనాథ్, నాగభూషణం
కమల్ రీగల్ మనోహర్ సరోజ్
హైద్రాబాద్ హైద్రాబాద్ సికింద్రాబాద్ వరంగల్
రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

అడ్వాన్స్ బుకింగ్
కమల్లో ఉదయం: 11-00 నుండి 1-00 గం. వరకు
రీగల్: ఆటల సమయాలలో మాత్రమే

పూర్తారిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

అన్నపూర్ణా వారి
పూలరంగడు
నిర్మాత డి మధుసూదనరావు
దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు

బసంత్ రాజేశ్వర్ శ్రీ దుర్గాకళామందిర్
హైద్రాబాద్ సికింద్రాబాద్ వరంగల్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30